
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 19 జూలై 2026 సంపుటి : 01 సంచిక :186 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: కుమార షష్ఠి, హోరాలు సూర్యోదయం: 5:35 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 10:08 । చంద్రాస్తమయం: 10:28 తిథి: శుద్ధ పంచమి ఉ. 7:36 వరకు, తదుపరి షష్ఠి నక్షత్రం: ఉత్తర రా. 10:35 వరకు, తదుపరి హస్త యోగం: పరిఘ రా. 12:18 వరకు, తదుపరి శివ కరణం: బాలవ ఉ. 7:36 వరకు, తదుపరి కౌలవ రా. 7:21 వరకు, తదుపరి తైతిల

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

- సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి తరలించడాన్ని తప్పుబట్టిన రాహుల్ గాంధీ
- విద్యా ఖర్చులు, పేపర్ లీకులు, విద్యార్థుల ఆత్మహత్యలే కీలక సమస్యలని వ్యాఖ్యలు

### చెత్త నుంచి సంపద సృష్టించడమే
# కూటమి లక్ష్యం



- రాష్ట్రంలో అక్టోబరు 2 నాటికి చెత్త లేకుండా చేస్తాం
- ఇంట్లో ఎవరికివారే తడి, పొడి చెత్తలను వేరు చేసుకోవాలి
- తడి చెత్తను కంపోస్ట్‌గా తయారుచేసుకోవాలి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

చెత్త నుంచి సంపద సృష్టించడమే కూటమి లక్ష్యం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అక్టోబరు 2 నాటికి చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. ఇంట్లో ఎవరికివారే తడి, పొడి చెత్తలను వేరు చేసుకోవాలని సూచించారు. తడి చెత్తను కంపోస్ట్‌గా తయారు చేసుకోవాలన్నారు. శాశ్వతంగా చెత్త నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గుడివాడలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యాక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. గుడివాడ నుంచే వర్చువల్‌గా రాష్ట్రవ్యాప్తంగా - మిగతా3లో



### పోలవరం జిల్లాలో
# విషాదం

- గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి
- నదిలో చేపలు పట్టేందుకు వెళ్లిగోదావరిలో గల్లంతైన ఐదుగురు గిరిజనుల మృతదేహాలు లభ్యం
- మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు

**అమరావతి**

వారు చేపల వేటను వృత్తిగా నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. రోజులాగానే ఇవాళ కూడా చేపల వేట ప్రారంభించారు. కొద్ది సేపటి వరకు అంతా సజావుగానే సాగింది. ఈ క్రమంలో లోతైన ప్రాంతంలోకి వెళ్లడంతో ఒక్కసారిగా నీటిలో గల్లంతై మృతి చెందారు. దీంతో వారికి ఇదే చివరి రోజైంది. ఈ విషాద ఘటన పోలవరం జిల్లాలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గొమ్ము కొత్తగూడెంకు చటటందిన ఊకె సుశీల (37), ఊకె లక్ష్మి (37), - మిగతా3లో




## అమెరికా వీసా ఫ్లెక్సిబిలిటీకి చెక్

- తీవ్ర ఆందోళనలో భారత విద్యార్థులు!
- డ్యురేషన్ ఆఫ్ స్టేటస్ విధానం రద్దు చేసిన అమెరికా
- ఎఫ్-1, జె-1, ఐ వీసా హోల్డర్లకు గరిష్ఠంగా నాలుగేళ్ల స్టే పరిమితి
- లక్షలాది భారతీయ విద్యార్థులపై ప్రభావం

## భారత అంతరిక్ష చరిత్రలో నవశకం

- స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
- భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు సృష్టి
- శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం చారిత్రాత్మకం
- ప్రధాని సందేశంతో పాటు పలు పేలోడ్లను కక్ష్యలోకి మోసుకెళ్లిన 'విక్రమ్-1'





### సోనమ్ వాంగ్‌చుక్‌పై పోలీసుల చర్య
## ప్రజాస్వామ్యానికే మచ్చ

- ప్రొఫెసర్ జి.డి. అగర్వాల్, ఒలింపిక్ రెజ్లర్, రైతులు, ఇలా ఎవరినీ మోదీ సర్కార్ వదిలిపెట్టలేదని ఖర్గే వ్యాఖ్య
- ప్రతి పౌరుడికి తమ గళాన్ని వినిపించే హక్కును రాజ్యాంగం కల్పిస్తోందన్న పవన్ ఖేడా
- వాంగ్‌చుక్ ఘటన దాని మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టింది

### భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి
# ముహూర్తం ఖరారు

- ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- జీఎంఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ తొలిదశ వ్యయం రూ. 4,592 కోట్లు
- తొలిదశలో ఏటా 63 లక్షల మంది ప్రయాణికులకు సేవలు



**అమరావతి**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో గత కొంతకాలంగా ప్రారంభోత్సవ తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. శనివారం సాయంత్రం విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, ఈ కీలక ప్రకటన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. - మిగతా3లో

### విజయవాడ నుంచి కనెక్టివిటీ
## పెంచేందుకు ప్రయత్నాలు



- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన నియంత్రణ సేవల భవనం ప్రారంభం
- ప్రారంభోత్సవానికి హాజరైన కేంద్రమంత్రి రామ్మోహన్, ఎంపీలు కేశినేని చిన్ని, బాలశౌరి
- ఏటీసీ భవనం ముందు మొక్క నాటిన రామ్మోహన్, చిన్ని



## అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

- భక్తులు రావొద్దని అధికారుల సూచన
- ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేత

## బాణసంచా పరిశ్రమలో పేలుడు

- 9 మంది మృతి- పలువురికి తీవ్రగాయాలు!
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రప్రభుత్వం
- పేలుడులో గాయపడినవారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించిన కేంద్రం



# ప్రజలను మోసం చేయడం లేదు చికెన్ సెంటర్ల యాజమాన్యాలు

## ఎస్ఐ సమక్షంలో చికెన్ ధరలపై వివరణ ఇచ్చిన వ్యాపారులు

## కిలో పై రూ.20--30 మాత్రమే లాభం అంటున్న కంబదూరు చికెన్ సెంటర్ల యాజమాన్యాలు



**కంబదూరు, జూలై 18: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరులో గత గురువారం చోటుచేసుకున్న చికెన్ ధరల వివాదానికి సంబంధించి స్థానిక చికెన్ సెంటర్ల యాజమాన్యాలు శనివారం పోలీసు అధికారులకు వివరణ ఇచ్చారు. ప్రజలను మోసం చేస్తున్నామనే ఆరోపణలను ఖండించిన వారు, పెట్టుబడిపై కిలోకు కేవలం రూ.20 నుంచి రూ.30 వరకు మాత్రమే లాభం పొందుతున్నామని తెలిపారు.గత గురువారం స్నేహ కోళ్ల వ్యాన్‌ను అడ్డుకొని హోల్‌సేల్ ధరలు తెలుసుకున్న కొందరు ప్రజలు, కిలో చికెన్‌ను రూ.300లకు విక్రయించడం సమంజసం కాదంటూ ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు శాఖలకు ఫిర్యాదులు అందడంతో శనివారం చికెన్ సెంటర్ల యాజమాన్యాలు కంబదూరు ఎస్ఐ లోకేష్, ను కలిసి తమ వాదనను వివరించాయి.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోనూ ఇదే తరహా ధరలు అమలులో ఉన్నాయని, రవాణా, నిర్వహణ, కార్మిక వ్యయం తదితర ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే తాము అధిక లాభాలు పొందడం లేదని యాజమాన్యాలు పేర్కొన్నాయి. ప్రజల నుంచి అనవసరంగా అధిక ధరలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశాయి.అదేవిధంగా ప్రతిరోజూ పత్రికల్లో ప్రచురితమయ్యే చికెన్ ధరలను పరిశీలించి కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించాయి. కర్ణాటకలోని కొత్తకోట ప్రాంతంలో తక్కువ ధరలకు లభించే చికెన్ నాణ్యత విషయంలో కూడా వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్, సమక్షంలో స్నేహ చికెన్ యాజమాన్యాన్ని కూడా పిలిపించి చర్చించినట్లు తెలిసింది. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ మోసం చేసే ఉద్దేశం తమకు లేదని, వ్యాపారంపై అపోహలు సృష్టించవద్దని చికెన్ సెంటర్ల యాజమాన్యాలు కోరాయి. గత గురువారం జరిగిన ఘటన నేపథ్యంలో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేందుకే ఈ వివరణ ఇచ్చినట్లు వెల్లడించాయి.

# బహుజన్ సమాజ్ పార్టీ( బి యస్ పి) ఆలూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆలూరు,హొలహర్వి మండల నూతన అధ్యక్షుల నియామకం?

**బి యస్ పి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ నియామక పత్రాలు అందజేత**



**హోలహర్వి జూలై 18, ప్రజాజ్యోతి :-** బహుజన సమాజ్ పార్టీ ఆలూరు అసెంబ్లీ కమిటీ ముఖ్య సమావేశం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మలిగే రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ పాల్గొని కమిటీ సభ్యులను నియమిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి మరియు పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆలూరు నియోజకవర్గ పరిధిలో నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు తెలిపారు.? సమావేశంలో నూతనంగా ఎంపికైన నాయకులకు ఆయన నియామక పత్రాలను అందజేసి, మీడియా ముఖంగా వివరాలను ప్రకటించారు.?ఆలూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి హెచ్. బద్రి? ఆలూరు మండల అధ్యక్షులు బి. శాంతప్ప? హోలహర్వి మండల అధ్యక్షులు ఎస్. యోగానంద? ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన నాయకులు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి, క్షేత్రస్థాయిలో బహుజన్ సమాజ్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నూతన నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.?ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మలిగే రామలింగయ్య పార్టీ ముఖ్య నాయకులు నాగరాజు, రామాంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలోకి 20 కుటుంబాలు సామూహిక చేరిక

- కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన యువ నాయకులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు
- ప్రజల్లో ఆత్మీయ విశ్వాసం నింపడమే బలం మండల అభివృద్ధిపై టీడీపీ ప్రత్యేక దృష్టి సారించింది
- ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : కిమిడి రామ్ మల్లిక్ నాయుడు
- అంతర్గత రోడ్ల నిర్మాణం , నీటి పారుదల సౌకర్యాలకు కృషి : మాజీ ఎంపీపీ ,జిల్లా టిడిపి రైతు అధ్యక్షులు పైల బలరాం



**గరివిడి , ప్రజాజ్యోతి న్యూస్ :**గరివిడి మండలం, దేవాడ గ్రామ పరిధిలోని చీపురుపల్లి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మరో పటిష్టమైన బలం చేకూరింది. గ్రామంలోని ప్రముఖ వ్యక్తి మహంతి వాసు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరాయి.కొత్తగా చేరిన వారికి చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు తనయుడు ,యువ నేత, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పార్టీ కండువా కప్పి, పార్టీ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆత్మీయ విశ్వాసమే టిడిపి బలమని అన్నారు. దేవాడ గ్రామ ప్రజలు చూపిన ఈ నమ్మకాన్ని మేము కాపాడుకుంటామని ,రాష్ట్ర ప్రభుత్వంలో టిడిపి ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ఇటీవల ప్రకటించిన అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పింఛన్ పెంపు వంటి నిర్ణయాలు దళిత, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. ఈ ప్రభుత్వ విధానాల వల్లనే ప్రజలు మా వైపు ఆకర్షితులవుతున్నారనన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు పైలబలరాం పాల్గొని కొత్త సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గరివిడి మండలం అభివృద్ధి పట్ల టిడిపి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా తాగు నీటి సమస్య, మండలంలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, నీటి పారుదల సౌకర్యాల కల్పనకు పార్టీ కృషి చేస్తుందన్నారు. ఇవన్నీ ప్రజల ఓటు వల్లే సాధ్యమవుతాయన్నారు.టిడిపి గరివిడి మండల అధ్యక్షులు సారిపాక సురేష్ మాట్లాడుతూ దేవాడ గ్రామంలో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో టిడిపి త్రివర్ణ పతాకం ఎగురవేస్తుందన్నారు. ఈ 20 కుటుంబాల చేరిక మా బలాన్ని మరింత పెంచిందన్నారు.కొత్తగా చేరిన కుటుంబాల తరపున మహంతి వాసు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధి పనులు చూసి మేమంతా కలిసి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నామన్నారు. పార్టీ మాకు అన్ని విధాల అండగా ఉంటుందని నమ్మకం ఉందన్నారు.టిడిపి శ్రేణులు ఈ చేరికను స్వాగతిస్తూ, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సభ్యులందరికీ పార్టీ తరపున ఘన స్వాగతం పలికారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే కూన రవికుమార్**




**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:** ఆముదాలవలస నియోజకవర్గంలోని పొందూరు పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి భాగస్వామ్యం కావాల్సిన ప్రజా ఉద్యమమని అన్నారు. పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి--పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలని సూచించారు. పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుంటేనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని తెలిపారు.పొందూరు పట్టణ అభివృద్ధితో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సహకారంతో పరిశుభ్రమైన, అందమైన పట్టణంగా పొందూరును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ఏ.పి.ఓ పైల శ్రీనివాస రావు ,జనక చక్రవర్తి , ఏ.పీఎం గురుగుబెల్లి శ్యామల రావు , అనకాపల్లి శ్రీనివాస్ రావు వైద్య సిబ్బంది అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా అదృశ్యం.. ఆచూకీ తెలిపాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



ప్రజా జ్యోతి న్యూస్ -- మైలవరంజమ్మలమడుగు మండలం భీమరాయుని కొట్టాల గ్రామానికి చెందిన గద్దె వెంకటరమణ (60) గత రెండు రోజులుగా కనిపించ కుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన తండ్రి పేరు గద్దె పెద్ద గురప్ప.ఇంటి నుంచి బయటకు వెళ్లిన అనంతరం తిరిగి ఇంటికి రాలేదని, వెళ్లే సమయంలో తన మొబైల్ ఫోన్‌ను కూడా ఇంటి వద్దే ఉంచి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఆయన కోసం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టినా ఇప్పటివరకు ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గద్దె వెంకటరమణ ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే 78939136 20 నంబర్‌కు సంప్రదించి సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై ఎస్ఐ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరారు.

## ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు.. వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండల పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై సంచరించే ట్రాక్టర్ల వెనుక భాగంలో రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లు అతికించారు. రాత్రి సమయంలో జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించడం, ఇతర వాహనదారులకు ట్రాక్టర్లు ముందుగానే కనిపించేలా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పోలీసులు తెలిపారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.

## 15రోజుల్లో సమస్యలు పరిష్కరించే దిశగా.ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు.ఈ ప్రజా ధర్బార్ లో,32 వినతి పత్రాలు స్వీకరించారు రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పిం ఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## గోదావరిలో ఐదుగురి మృతి.. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి

**ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా**
**మృతదేహాలను చూసి భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే**
**చేపల వేటలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి**



**ఎటపాక, జూలై 18 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గొమ్ము కొత్తగూడెం గ్రామంలో గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు గిరిజనులు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శనివారం హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. శనివారం ఉదయం గొమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు పురుషులు, ఎనిమిది మంది మహిళలు కలిసి గొల్లగూడెం సమీపంలోని గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లారు. చున్నీలు, దోమతెరలతో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు ఐదుగురు నీటిలో మునిగిపోయారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. మృతులు ఉకే లక్ష్మి (37), ఉకే సుశీల (37), బసిబోయిన బాలరాజు (40), తుర్రం భారతి (40), ఉకే రమేష్ (37)గా గుర్తించారు. మృతదేహాలను చూసిన ఎమ్మెల్యే శిరీషాదేవి తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చేపల వేట సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రమాదకర పరిస్థితుల్లో సాహసాలకు పాల్పడవద్దని, గోదావరి తీర ప్రాంత గ్రామాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎటపాక టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి వల్లభనేని చందు, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మువ్వా శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, ఎంపీటీసీ పాయం దేవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జి బాచినేని మల్లేశ్వరరావు, నలజాల మధు, పాటి సంపత్, నలజాల శ్రీకాంత్, విజ్జగిరి రవితేజ, పాలడుగు నవీన్, స్రవంతి, మాజీ ఎంపీపీ రమాదేవి, మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనకు పెద్దాపురం సీఐ వైఆర్కే చైతన్య కార్యక్రమం

--మహిళలు,చిన్నారుల భద్రతపై ప్రత్యేక సూచనలు..

--సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపు





**కాకినాడ జిల్లా జూలై 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పెద్దాపురం సీఐ వైఆర్కే శ్రీనివాస్ అన్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సీఐ వైఆర్కే. ఆధ్వర్యంలో దివిలి గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,చిన్నారుల భద్రత,సైబర్ నేరాల నివారణ,సామాజిక బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మహిళలపై నేరాల నియంత్రణ,బాల్య వివాహాల దుష్పరిణామాలు,గుడ్ టచ్-బ్యాడ్ టచ్,పోక్సో చట్టం,రోడ్డు భద్రతా నియమాలు,శక్తి యాప్ వినియోగం,లవ్ ట్రాప్స్ పట్ల అప్రమత్తత,శక్తి టీమ్స్ సేవలపై వివరించారు.వాట్సాప్ ప్రొఫైల్ పిక్చర్‌ను అందరికీ కనిపించేలా బహిరంగంగా ఉంచడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించారు.ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ మోజులో అపరిచితులతో ఫొటోలు,సెల్ఫీలు దిగడం ప్రమాదకరమని హెచ్చరించారు.ఇలాంటి ఫొటోలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలంటే అత్యాశ, నిర్లక్ష్యాన్ని విడనాడాలని పోలీసులు సూచించారు.అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.డయల్ 100, 112, చిన్నారుల రక్షణకు 1098,మహిళల సహాయం కోసం 181 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.యువతను పెడదోవ పట్టిస్తున్న మాదకద్రవ్యాల అలవాట్ల వల్ల కలిగే అనర్థాలను వివరించి,వాటికి దూరంగా ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. కాలేజీల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు,చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బి. శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ వి. సృజన్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ.ఎస్. రామేశ్వరరావు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

టిడిపి నాయకులు

గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించిన

టిడిపి నాయకులు





**కౌతాళం జూలై 18 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలో స్వేచ్ఛ, గ్రామ శుభ్రత మన బాధ్యత కార్యక్రమం మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్, రాఘవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లిగయ్య, ఆదేశాలతో ఎంపీడీవో స్వర్ణలత మరియు పంచాయితీ కార్యదర్శి పవన్ ఆధ్వర్యంలో నేడు కౌతాళం మండల కేంద్రంలో స్వచ్ఛ పథం గ్రామ శుభ్రత మన బాధ్యత కార్యక్రమం ముందుగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, అనంతరం ఎంపీడీఓ, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాల పరిసర ప్రాంతాల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు,అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి,పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు.ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు ర్యాలీ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి కౌతాళం టిడిపి నాయకులు పాల్గొని గ్రామ శుభ్రత మన అందరి బాధ్యత అని తెలిపారు మరియు ప్రజల్లో శుభ్రతపై చైతన్యం రావాలని తద్వారా మన పరిసరాలు గ్రామం శుభ్రంగా ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు ప్రత్యేకంగా స్వచ్ఛభారత్, పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను సేకరించి ట్రాక్టర్లలో వెయ్యాలని సూచించారు.గ్రామ శుభ్రత అనేది కేవలం ఒక రోజుతో ఆగిపోకూడదని ఇది నిరంతరం మన జీవన శైలిలో ఒక కార్యచరణ అని తెలిపారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ శోభరాణి,ఎంపీడీఓ స్వర్ణలత, గవర్నమెంట్ డాక్టర్ రజిత, కన్నడ స్కూల్ హెచ్‌ఎం, టీచర్స్ చెట్లు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్‌ఎల్సీ చైర్మన్ టిప్పు సుల్తాన్, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు,కౌతాళం మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు,టిడిపి నాయకులు గిరి, ముఖన్న,డీలర్ రమేష్,తెలుగు యువత నాయకులు గొట్టయ్య ఫీల్డ్ అసిస్టెంట్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించిన పరిశోధన శాస్త్రవేత్తలు



**ఎమ్మిగనూరు 18 జులై (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో బనవాసి కృషిజ్ఞాన కేంద్రంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ, పరిశోధన సంచాలకులు డా. జి. రామచంద్రరావు మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. వి. జయలక్ష్మి కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే చేపడుతున్న వివిధ పరిశోధన, శిక్షణ, విస్తరణ కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనులను సమీక్షించారు.అనంతరం ఆర్‌కేవీవై (క్షువ్) పథకం కింద నిర్మించిన గోదాంను, క్షేత్ర ప్రదర్శన యూనిట్లు, ఫార్మ్ కార్యకలాపాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.తదుపరి ఎమ్మిగనూరు మండలం బొడబండ గ్రామంలోని పత్తి పంటను ఉపకులపతి పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పంట ఎదుగుదల, వర్షాభావ పరిస్థితుల ప్రభావం, పురుగు–తెగుళ్ల ఉధృతి, రైతులు అనుసరిస్తున్న యాజమాన్య పద్ధతులపై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను రైతులకు సూచిస్తూ, కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అవసరమైన సాంకేతిక సలహాలు నిరంతరం అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. శారదా జయలక్ష్మి దేవి, డా. పి. సుజాతమ్మ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త & ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి, వ్యవసాయ శాఖ అధికారులు మరియు కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షం కోసం రాముల దండ

భజనలు, ప్రత్యేక పూజలతో వర్షదేవుని కరుణ కోరిన రామభక్తులు



**కంబదూరు, జూలై 18: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలు బాగా పండాలని, కరువు పరిస్థితులు తొలగిపోవాలని కోరుతూ కంబదూరు మండల పరిధిలోని పాలూరు గ్రామానికి చెందిన రామభక్తులు శనివారం "రాముల దండ" నిర్వహించారు. ఈ సందర్భంగా పాలూరు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామభక్తులు కాలినడకన బయలుదేరారు. పాలూరు నుంచి కొత్తమిద్దెల, గొల్లపల్లి, కదిరి, దేవరపల్లి, అండేపల్లి గ్రామాల మీదుగా ప్రయాణిస్తూ "జయ జయ రామా... జానకీ రామా" అంటూ భక్తి గీతాలు ఆలపిస్తూ ముందుకు సాగారు. అనంతరం కుందుర్పి మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని భజనలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి తిరిగి వివిధ గ్రామాల మీదుగా పాలూరు గ్రామానికి చేరుకుని కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా రామభక్త భజన బృందం సభ్యులు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, బోరుబావులు నీటితో నిండాలని, పశువులకు మేత, తాగునీటి కొరత లేకుండా చూడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించాలని, రైతన్నలతో పాటు మూగజీవాలన్నీ సుభిక్షంగా ఉండేలా శ్రీరాముడు, ఆంజనేయస్వామి అనుగ్రహం ప్రసాదించాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పిన ఈ రాముల దండలో పలువురు భక్తులు పాల్గొని శ్రీరామ నామస్మరణతో గ్రామీణ ప్రాంతాలను మార్మోగించారు.

# నీరు లేక మరుగుదొడ్లకు ఇబ్బంది

స్పందించిన వద్దికాసులు

పాఠశాల నీటి సమస్యపై వెంటనే స్పందన..

మోటారు మరమ్మతు, పైప్‌లైన్ మార్పు



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలోని ఎంపీపీఎస్ (వీరాపు) ప్రాథమిక పాఠశాలలో మోటారు పాడవడం, పైప్‌లైన్ దెబ్బతినడంతో కొంతకాలంగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో పాఠశాల విద్యార్థులు తాగునీటితో పాటు మరుగుదొడ్ల వినియోగానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు మరుగుదొడ్లు ఉపయోగించేందుకు నీరు లేక ఇబ్బందిపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యను గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వద్దికాసులు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి తన సొంత ఖర్చుతో పాడైన మోటారును మరమ్మతు చేయించారు. అలాగే దెబ్బతిన్న పైప్‌లైన్‌ను మార్పించి పాఠశాలకు తిరిగి నీటి సరఫరా పునరుద్ధరించారు.నీటి సమస్య పరిష్కారం కావడంతో పాఠశాలలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు పొందడంతో పాటు మరుగుదొడ్లను కూడా సక్రమంగా వినియోగిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన వద్దికాసులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రతకు సంబంధించిన సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## ఏరిగేరిలో ఘనంగా నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

:-పరిశుభ్రమైన గ్రామాలే స్వర్ణాంధ్రకు పునాది.. పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి



**కౌతాళం జూలై 18 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఏరిగేరి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర దేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో టిడిపి సీనియర్ నాయకులు రామలింగ మరియు హోటల్ బసవ వారి ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్స్ మరియు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి, పరిసరాలను శుభ్రపరిచారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర అవగాహన ర్యాలీను చేశారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ర్యాలీ సందర్భంగా "పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవనం", "తడి చెత్త పొడి చెత్త వేరు చేయండి", "బిన్ అండ్ బ్యాగ్ విధానాన్ని ప్రతి ఇంటిలో అమలు చేద్దాం" వంటి నినాదాలను చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.అలాగే బస్టాండ్ లో మానవహారం నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ఎస్ డబ్ల్యూపిసి కేంద్రం నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య, గిడ్డయ్య, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు రామలింగ హోటల్ బసవ మరియు గ్రామ ప్రజలు, అంబసిడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

: రెట్రోఫిట్టెడ్ స్కూటర్ల పంపిణీ



**బేతంచర్ల:జూలై 18,(ప్రజా జ్యోతి)**దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గానికి ఉచితంగా మంజూరైన రెట్రోఫిట్టెడ్ స్కూటర్లను బుధవారం బేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో దివ్యాంగ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులు స్వయం ఆధారంగా జీవించేందుకు ఇలాంటి సహాయ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు.అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెట్రోఫిట్టెడ్ స్కూటర్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డోన్ డిఎస్పి శ్రీనివాసులు సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు, నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, టిడిపి నాయకుడు తిరుమలేశ్ చౌదరి పార్లమెంట్ ఆర్గనైజర్ నెంబర్స్ బుగ్గన ప్రభాకర్ రెడ్డి ఉన్నం సుధాకర్ గూటుపల్లె టిడిపి నాయకుడు తిమ్మారెడ్డి చౌదరి 10 వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, కొలుములపల్లె టిడిపి నాయకుడు రామనాథం మరికుంట మాధవ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, దివ్యాంగ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జెడి ఎం.వి ప్రసాద్ ను కలిసిన జాస్ నేతలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 18 (ప్రజా జ్యోతి)**సమాచార పౌర సంబంధాల శాఖ కడప జోన్- 4 రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. వెంకటేశ్వర ప్రసాద్ ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇండియా(జాస్)నేతలు గుండ్రాతి విజయకుమార్, ఎన్. వి. సుబ్బారెడ్డి, ఎస్ వి రమణ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఆయనను శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు. జోన్ పరిధిలో జర్నలిస్టులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. కొంతమంది జర్నలిస్టులకు మూడవ విడతలో ఇవ్వవలసిన అక్రిడేషన్లు త్వరగా మంజూరు చేయించాలని కోరారు. జర్నలిస్ట్ లకు మేలు చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.


## అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామికి వైభవంగా శనివారం పూజలు....




**చాగలమర్రి , జూలై 18( ప్రజాజ్యోతి న్యూస్ );** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( ముడురాళ్లపల్లె, గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూజ నిర్వహించారు. దాదాపుగా 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేశారు. భజన బృందంతో ప్రతి శనివారం' భజన కార్యక్రమం చేస్తున్నారు. పూజకు ఉభయదారులుగా వెంకటేష్ ధర్మపత్ని సురేష , కుమార్తె గుణవేదాంశిక , చిన్న ఈశ్వరయ్య , వెంకటసుబ్బయ్య చిన్న వెంకటేష్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి శాలువ కప్పి ఉభయదారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాగువాడ లో బస్సుస్టాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి





ప్రజల కోసం నిలబడిన యువనాయకుడు కృష్ణ సోయి.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.శ్రీకాకుళం జిల్లా** పాతపట్నం మండలంలో గల కాగువాడ గ్రామం సమస్యలపై ఎప్పుడూ స్పందించే కాగువాడ యువనాయకుడు కృష్ణ సోయి.మరోసారి తన చొరవ చూపించారు. కాగువాడ గ్రామంలో బస్సు స్టాప్ లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు, రోజువారీ కూలీలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామం మీదుగా బస్సులు వెళ్తున్నా ఆపకుండా వెళ్లిపోతున్నాయని, దీనితో ప్రజలు చాలా దూరం నడవాల్సి వస్తుందని వినతి పత్రంలో వివరించారు. వెంటనే బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు.పదవి ఏమీ లేకుండానే ప్రజల కోసం ఇలా ముందుకు వచ్చి పోరాడుతున్న కృష్ణ సోయి సేవా దృక్పథం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన చొరవను గ్రామస్తులు అందరూ ప్రశంసిస్తున్నారు.ప్రజా సమస్య ఉంటే చాలు, కృష్ణ సోయి వెంటనే స్పందిస్తారు" అని స్థానికులు అంటున్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 396 ను వెంటనే రద్దు చేయాలి





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పామిడి ఎస్ ఆర్ ఓ అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు మాట్లాడుతూ.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినటువంటి జీవో నెం. 396 ను వ్యతిరేకిస్తూ పామిడి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు డి.టి.పి ఆపరేటర్లు పామిడి సబ్ రిజిష్టరు కి జీవో నెంబర్: 396 ను రద్దు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని మెమోరాండం సమర్పించ డం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతో పాటు కక్షిదారులకు సంబంధించి స్వంత వ్యవహారమైన దస్తావేజు తయారీ విధానమును కూడా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జారీ చేసిన జీవో నెం.396 ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పామిడి సబ్ రిజిష్టరు కార్యాలయం పరిధిలో ఈ నెల 20/07/2026 నుండి 31/07/2026 వరకు దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు డి.టి.పి ఆపరేటర్లు పెన్ డౌన్ చేయడం జరుగుతుందని మరియు ప్రజలు అందరు ఈ నిరసన కార్యక్రమానికి సహకరించాలని పామిడి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ప్రజలను కోరడమైనది. బ్రిటిష్ కాలం నుంచి దస్తావేజు లు రాయడం ద్వారా ఉపాధి పొందుతున్నటువంటి దస్తావేజు లేఖర్ల ఉపాధి నీ కోల్పోవడం జరు గుతుంది. దస్తావేజు లేఖరుల వృత్తిని ప్రభుత్వ విధానాల ద్వారా నూతనంగా ప్రవేశపెట్టిన జీవో నెం.396 ద్వారా తమ పొట్ట కొట్టకుండా ఉండాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**గుంతకల్లు జూలై 18 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఆవరణలో శనివారము ఆలయ ఈఓ మేడేపల్లి విజయ రాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఓమినీ హాస్పిటల్ కర్నూల్ వారు ఆలయ యావన్మంది సిబ్బందికి, భక్తులకు, గ్రామ ప్రజలకు సుమారుగా 700 మందికి ఉచిత వైద్య పరీక్షలు బిపి, షుగర్, పల్స్ గుండెకు సంబంధించి ఈసీజీ, టుడే ఈకో, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు కే రాఘవాచార్యులు, కర్నూలు ఓమినీ హాస్పిటల్ డాక్టర్ ఇందు ప్రకాష్ రెడ్డి (కార్డియాలజిస్ట్ ), డాక్టర్ శిశిర (జనరల్ మెడిసిన్), డాక్టర్ సుదీప, డాక్టర్ శ్రీజ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి యస్. హరి ప్రసాద్ యాదవ్, సహాయ కార్యనిర్వహణాధి కారి, పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉండవల్లి నివాసంలో విద్య మరియు ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ని కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధిపై సంపూర్ణ సహకారం అందించాలని వినతి. హిరమండల మండల కేంద్రంలో నూతన బీసీ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తూరు మండలం లోగల నివగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.పాతపట్నం మండలం కాగువాడ ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యూ ఆర్ఈ ఎస్ స్కూల్ శాశ్వత భవనం మంజూరు చేయాలని కోరారు పాలిటెక్నికల్ కళాశాల మంజూరు వేగవంతం చేయాలని అభ్యర్థించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ని ఉండవల్లి నివాసంలో కలిసిన పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవింద రావు ,ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి చెందేందుకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు అలాగే నియోజకవర్గంలో హిరమండలం మండల కేంద్రం లో బీసీ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేయాలని అదేవిధంగా పాలిటెక్నికల్ కళాశాల మంజూరు వేగవంతం చేయాలని విన్నవించారు, అభలాసింగి ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వినతులను స్వీకరించిన లోకేష్ బాబు గారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

## ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్



**శంఖవరం జూలై 18 (ప్రజా జ్యోతి న్యూస్)** మాజీ మంత్రివర్యులు, సామాజిక ఉద్యమ నాయకులు ముద్రగడ పద్మనాభం అకాల మరణం పట్ల, ప్రతిపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి విచ్చేసిన ఆయన, ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ముద్రగడ పద్మనాభం గారు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారు. ఆయన లేని లోటు తీరనిది. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత" అని అన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

**కూటమి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చిన టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరులో టిడిపి సన్నాహక సమావేశం**





**ఆలూరు,జూలై 18, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు నియోజకవర్గం,ఆస్పరి మండల కేంద్రంలో ఈ నెల 25 న జరగబోయే ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి నాయకత్వంలో పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటన మరియు సభను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు అవసరమైన కార్యాచరణపై నాయకులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.కార్యక్రమానికి జిల్లా, మండల, గ్రామ కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, దేవాలయ కమిటీ చైర్మన్లు, బూత్ స్థాయి ఇన్చార్జిలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయడానికి దిశా నిర్దేశం చేశారు. బహిరంగ సభను ఉత్సాహంతో, పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం పరిసరాల పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుంది -- ఎమ్మెల్యే ఎంజీఆర్ డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, వింద్యార్థిని, విద్యార్థులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణంతోనే ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని ప్రజలందరూ తమ ఉద్యమంగా భావించి విజయవంతం చేయాలని కోరారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన భూమి -- మన ఉద్యోగం -- మన హక్కు" నినాదంతో జూలై 20న రంపచోడవరంలో ఆదివాసి మహా గర్జన



**కూనవరం, జూలై 18: ప్రజా జ్యోతి** షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కుల పరిరక్షణ, జీవో నెం.3కు ప్రత్యామ్నాయ జీవో జారీ, 1/70 భూసంరక్షణ చట్ట పరిరక్షణ వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం జూలై 20న రంపచోడవరంలో నిర్వహించనున్న "ఆదివాసి మహా గర్జన" సభను విజయవంతం చేయాలని ఆదివాసి అడ్వకేట్లు మడివి రవితేజ మరియు ధర్ముల లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు.దశాబ్దాల పోరాటంతో సాధించు కున్న ఆదివాసీ హక్కులు ప్రస్తుతం ప్రమాదంలో ఉన్నాయని, షెడ్యూల్డ్ ఏరియా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో స్థానిక ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ జీవో జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఆదివాసీల భూములకు రక్షణ కల్పించే 1/70 చట్టాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసి చట్టాన్ని కాపాడాలని కోరారు. ఈ మహాగర్జన ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, ఆదివాసీల ఆత్మగౌరవం, భూమి, ఉద్యోగాలు, భవిష్యత్ తరాల హక్కుల కోసం నిర్వహిస్తున్న ఉద్యమమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆదివాసీలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, మేధావులు, యువత, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలే పార్టీ బలానికి మూల స్తశీబాలు.

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో క్యాడర్ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు ఎమ్మెల్యే ఎంజీఆర్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు - ఎమ్మెల్యే ఎంజీఆర్ శనివారం పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) క్యాడర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, బాధ్యతలు కల్పించడం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని అన్నారు.ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. నాయకత్వంపై విశ్వాసంతో సమిష్టిగా పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో విజయాలు కార్యకర్తల కృషిపైనే ఆధారపడి ఉంటాయని ఎమ్మెల్యే ఎంజీఆర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కామ్రేడ్ జి.వీరన్న 8 వ వర్ధంతి



**గుంతకల్లు జూలై 18 (ప్రజా జ్యోతి):** స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు కామ్రేడ్ జి.వీరన్న 8.వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించ డం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు మాట్లాడుతూ కా॥ జి. వీరన్న నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి డిగ్రీ వరకు చదివి పీడిత జనుల కోసం పని చేయాలిని భావించి 1996లో సిపిఎం సాధారణ కార్యకర్తగా డివైఎఫ్ఐ జిల్లా కన్వినర్గా ఉద్యమాన్ని ప్రారంభించి కార్మిక నాయకునిగా శింగనమల పార్టీ మండల కార్యదర్శిగా, 1998లో ఏర్పడిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా దాదాపు 22 సం॥రాలు ప్రజా పోరాటాల కు అంకితమై పనిచేశారు. అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. దళిత సమస్యల పట్ల విశేష అనుభవం ఉన్న నాయకుడి గా, సమరశీల పోరాటాలకు ప్రత్యక్షంగా పని చేసిన ధైర్యశాలి. ప్రస్తుతం దేశంలో మతోన్మాద పార్టీ నాయక త్వంలో ఆధికారంలో ఉన్నది. రాజ్యాంగం కల్పిం చిన హక్కులను కాలరా స్తున్నది. దళిత,గిరిజన. మైనారిటీలపై దాడులు పెరిగాయి. ప్రభుత్వ రంగా న్ని నాశనం చేస్తున్నది. రిజ ర్వేషన్లకు ప్రమాదం ఏర్ప డింది. వీరన్న ఆశయం నెరవేరాలంటే వినాశకర మైన విధానాలపై సమరశీల పోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు. నిధనవాడ, దళితుల భూసమస్య, తన స్వంత గ్రామం క్రిష్టిపాడులో వివక్షతకు వ్యతిరేకంగా నికరంగా నిలబడిన వ్యక్తి. కెవిపిఎస్ లక్ష్యాలైన ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలన సాధన కోసం కృషి చేశారు. పాదయాత్ర లు, సైకిలీయాత్రలు, జీపు యాత్రలకు నాయకత్వం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్ర, రంగమ్మ పట్టణ కమిటీ సభ్యులు ఉలిగప్ప, తిమ్మప్ప, వెంకీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేము ఏకీభవిస్తున్నాం!..
## పోలవరం నిర్వాసితులు!..




**వి.ఆర్.పురం,జులై18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం ప్రాజెక్టు ముంపు గురౌతున్న మా పోలవరం నిర్వాసితులకు, తిరువూరు, దగ్గరలోని ఆర్"అండ్" ఆర్, కాలనీలకు పునరావాస కాలనీ మాఅందరికీ ఆమోదమేనని, వరరామచంద్రాపురం, గ్రామ ప్రజలందరూ ముక్తాకంఠంతో ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.తి రువూరు, గంపలగూడెం, మండలంలో ప్రభుత్వం, చూపించిన భూమి మాఅందరికీ ఆమోదయోగ్యంగా ఉందని, మాకుఎటువంటి అపోహలులేవని,గ్రామప్రజలు ఏకాభిప్రాయంతో ఉన్నారని, కావాలని కొంతమంది స్వార్థంకోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తిరువూరు చూడటానికి వెళ్లిన మేమందరము ఏకకంఠంతో ఆమోదం తెలుపుతున్నామని ఈ సందర్భంగా వరరా మచంద్రాపురం, గ్రామ ప్రజలు తెలియజేయడమైనది.

## గొర్లకుంట తూము రిపేరు చేయక రైతుల అవస్థలు



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ జూలై 17 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మండలం ఎత్తి రాజు పల్లి గ్రామానికి చెందిన గొర్లకుంట సర్వేనెంబర్ 40/1 లో128 ఎకరాల విస్తీర్ణం కలదు ఈ యొక్క చెరువు కింద ఎత్తి రాజు పల్లె, తిమ్మరాజు పల్లె గ్రామాలకు చెందిన రైతుల భూములు సుమారు 150 ఎకరాల పారుదల కలదు అలాంటి చెరువుకు సంబంధించి తూము సుమారు గత ఐదు సంవత్సరాలు నుండి విరిగిపోయి పూర్తిగా పనిచేయకపోవడంతో రైతులు పైరు పండించుకొనుటకు అనేక ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో పై రెండు గ్రామాలకు చెందిన రైతులు పంట పండించుకొనుటకు చెరువులో నీరు లేకుండా పోతుంది. అందువలన రైతులు పైరు పెట్టుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా తెలుగు గంగ నుంచి వచ్చే నీటిని కూడా మేము తూము సరిగా లేకపోవడంతో వాటిని కూడా వినియోగించుకోలేక నష్టపోతున్నామని ఎత్తి రాజుపల్లె గ్రామానికి చెందిన రైతులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, శనివారపు రామిరెడ్డి, శనివారపు వెంకటసుబ్బారెడ్డి, బుసగాని చెన్నయ్య, ఎర్ర చెన్నయ్య, లగసాని చిన్నయ్య, దుంపల గంగిరెడ్డి,వారి ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయమై ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ కూడా ఏమాత్రం స్పందించలేదని వారన్నారు అదేవిధంగా మా గ్రామానికి చెందిన గొర్లకుంట ను ఎత్తి రాజు పల్లె కు చెందిన ఒక్కొక్కరు నాలుగు ఎకరాలు చొప్పున చెరువును ఆక్రమించి బోర్లు వేసుకుని కబ్జాకు పాల్పడ్డారని వారు ఆరోపించారు ఇప్పుడు మా గ్రామం రీ సర్వే జరుగుతున్నందున మా గ్రామ చెరువు అయిన గొర్లకుంటను పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి భూ కబ్జాదారుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరారు

### నాగేండ్ల .వెంకటసుబ్బారెడ్డి



మా గ్రామానికి చెందిన కొంతమంది మా చెరువు అయినా గొర్లకుంటను పూర్తిగా ఆక్రమించుకొని కబ్జాకు పాల్పడడంతో చెరువు పూర్తిగా కుషించుకుపోయి నీరు నిలువక రైతులు పంటలు పండించుటకు సరిపడా నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము కావున వెంటనే సంబంధిత అధికారులు చెరువును పూర్తిస్థాయిలో కొలతలు వేసి ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోనీ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత



**వేలేరుపాడు : 18 జూలై వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )**దకూటమి నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ఇంటి వద్ద బాధితులైన లాడే వెంకటేశ్వర్లు, బొడ్డు శివ సాయి కీ జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్,బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి అనిల్ (బాలకృష్ణ ) చేతుల మీదుగా అందించడం జరిగింది,చెక్కులను అందుకున్న బాధితులు మాట్లాడుతూ మాకు సహాయం అందించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఋణం తీర్చుకోలేమని, పవన్కళ్యాణ్ సహాయం మరువలేమని అన్నారు, మాకు ఈ చెక్కులు వచ్చే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా లాడే వెంకటేష్, శివ సాయిలు టీడీపీ అధ్యక్షుల వారికి, జనసేన ప్రధాన కార్యదర్శి కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి, శివరామ్ ప్రసాద్,ఎస్ వంశీ, కే భాను,టీడీపీ నాయకులు కే ముత్యాలరావు,పి లక్ష్మయ్య, జి, అనిల్,బి గంగాధర్ రావు,పి చిన్ని, సత్తిపండు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో రంపచోడవరం...
# ఆదివాసి హక్కుల పరిరక్షణకు కదలిరండి"





### -- కూనవరం మండలంలో అఖిలపక్ష నాయకుల విస్తృత ప్రచారం

**కూనవరం, జూలై 18:** ప్రజా జ్యోతిపోలవరం జిల్లా కూనవరం మండలంలోని దుగుట్ట, కూలపాడు, అభిచర్ల గ్రామాల్లో ఈ నెల 20న రంపచోడవరంలో జరగనున్న ఆదివాసి గర్జన బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు బాబు బొర్రయ్య, గుజ్జ బాబు మాట్లాడుతూ, 1/70 భూ బదలాయింపు చట్టానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే జీవో నెం.3 రద్దుతో గిరిజన యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొమరం భీమ్, బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, కారం తమ్మన్న దొర వంటి మహనీయులు పోరాడి సాధించిన ఆదివాసీ హక్కులు, చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. అమర వీరుల స్ఫూర్తితో ప్రతి ఆదివాసి ఐక్యంగా ముందుకు వచ్చి భవిష్యత్ తరాల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు.గ్రామాలు, వర్గాల తారతమ్యాలు పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ ఈ నెల 20న రంపచోడవరంలో జరిగే ఆదివాసి గర్జన ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని, ఆదివాసి చట్టాల జోలికి వస్తే గట్టిగా హెచ్చరిక పంపేలా భారీ సంఖ్యలో తరలిరావాలని అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కరక రాజ్ కుమార్, తెల్లం తమ్మయ్య, మేకల నాగేశ్వరరావు, బొగ్గ వెంకమ్మ, ఉయికా కన్నయ్య, సొందే పాపారావు, పాయం సత్యనారాయణ, మడకం నాగమణి, ఎంపీటీసీ ధర్ముల అమ్మాజీ తదితర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# చెన్నూరు మండలంలో ఘనంగా నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

### పరిశుభ్రమైన గ్రామాలే స్వర్ణాంధ్రకు పునాది
### -- ఎంపీడీవో బి. కిరణ్ మోహన్ రావు






ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 18-07-2026 (శనివారం) చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు గ్రామ పంచాయతీలో ఉదయం చెన్నూరు పార్కులో ఎంపీడీవో శ్రీ బి. కిరణ్ మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్స్ మరియు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి పార్కు పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం చెన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అవగాహన ర్యాలీను ప్రారంభించారు. ర్యాలీలో ముందు గా స్వచ్ఛ రథం మరియు శానిటేషన్ వాహనం ప్రయాణిస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాయి. ర్యాలీ సందర్భంగా "పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవనం", "తడి చెత్త పొడి చెత్త వేరు చేయండి", "బిన్ అండ్ బ్యాగ్ విధానాన్ని ప్రతి ఇంటిలో అమలు చేద్దాం" వంటి నినాదాలను చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రీన్ అంబాసిడర్స్, పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ చెన్నూరు బస్టాండ్‌కు చేరుకున్న అనంతరం అక్కడ మానవహారం నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే బిన్ అండ్ బ్యాగ్ (దీఌఅ ధీఘస్త్ర ౩ాఎర్వఎ) విధానం ద్వారా ఇంటి వద్దనే తడి, పొడి మరియు హానికర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలందరితో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించి బిన్ అండ్ బ్యాగ్ విధానాన్ని ప్రతి ఇంటిలో తప్పనిసరిగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, చెన్నూరు డివిజనల్ పంచాయితీ అధికారి కడప శ్రీ విజయ భాస్కర్ గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజలందరి భాగస్వామ్యంతోనే విజయవంతమవు తుందని, ప్రతి ఇంటిలో బిన్ అండ్ బ్యాగ్ విధానాన్ని అమలు చేసి తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా అందించడం ద్వారా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని" పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీ బి. కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ, "పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, బిన్ అండ్ బ్యాగ్ విధానాన్ని విజయవంతంగా అమలు చేసి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి గ్రామం ఆదర్శంగా నిలవాలని" కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజలకు పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, బిన్ అండ్ బ్యాగ్ విధానంపై అవగాహన కల్పించారు. అలాగే ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రీన్ అంబాసిడర్స్, పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదేవిధంగా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కూడా "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రధాన రహదారులు, కాలువలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలను పరిశుభ్రపరిచారు. బిన్ అండ్ బ్యాగ్ విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, మానవహారాలు, పరిశుభ్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు (గ్రాణఖాలు), సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్స్, పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా అధికారులు ప్రజలను ఉద్దేశించి "పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యవంతమైన సమాజం స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.

బి. కిరణ్ మోహన్ రావు
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
చెన్నూరు మండలం, వైఎస్సార్ కడప జిల్లా

## గుంతకల్లు పట్టణంలో తీవ్ర తాగునీటి సంక్షోభం
## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన



**గుంతకల్లు జూలై 18 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. గుంతకల్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో 8 రోజులకు ఒకసారి మాత్రమే తాగునీటి సరఫరా జరుగు తుండటం తో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని, ఈ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు శనివారం వారు కొట్టాల రోడ్డు లో గల ఎస్ ఎస్ ట్యాంకును ( సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్) గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో నీటి ట్యాంకును సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. పట్టణ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించ డంలో సంబంధిత అధికారు లు, ప్రభుత్వం వెంటనే చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ మరియు మండల నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి తమ మద్దతు తెలిపారు.

# షైనింగ్ స్టార్స్'గా మెరిసిన హోళగుంద మండలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు....!

**హోళగుంద, జూలై 18, ప్రజా జ్యోతి న్యూస్ –** పదో తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'షైనింగ్ స్టార్స్' పథకానికి హోళగుంద మండలం నుండి నలుగురు విద్యార్థులు ఎంపికై సంచలనం సృష్టించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా మార్కులు సాధించి,ఈ పథకానికి ఎంపిక కావడంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.మండల విద్యాధికారులు డాక్టర్ సుధారాణి,పి.కబీర్ సాబ్ తెలిపిన వివరాల ప్రకారం... మండలం నుండి 'షైనింగ్ స్టార్స్'గా ఎంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి:

**షైనింగ్ స్టార్స్ గా మెరిసిన ఆణిముత్యాలు వీరే..**

**షాలి మహమ్మద్ సక్లేన్ (బి సి ఈ):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హోళగుంద పాఠశాలకు చెందిన ఈ విద్యార్థి 582/600 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు.

**కె. నాగ చైతన్య (బి సి):** ఇంగళదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ విద్యార్థి 580/600 మార్కులతో సత్తా చాటాడు.

**సింగం ప్రియాంక (ఓ సి):**హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ విద్యార్థిని 568/600 మార్కులు సాధించి ప్రతిభ నిరూపించుకుంది.




**హరిజన అనితమ్మ (ఎస్ సి):**సులువాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ విద్యార్థిని 541/600 మార్కులతో ఘన విజయం సాధించింది.

**ఉపాధ్యాయుల, అధికారుల అభినందనల జల్లు**

పరిమిత వసతుల మధ్య చదువుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల ఖ్యాతిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన ఈ నలుగురు విద్యార్థులను మండల విద్యాధికారులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. వీరి విజయం మిగతా విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

**రేపు కర్నూలులో అభినందన సభ..!**




'షైనింగ్ స్టార్స్' పథకానికి ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులకు సోమవారం కర్నూలులో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ జరగనుంది. ఈ ప్రతిభా పురస్కారాల సభకు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరుకావాలని మండల విద్యాధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# గొల్లప్రోలులో ప్రజా సమస్యపై గుండ్ర సుబ్బారావు 'మెరుపు' స్పందన!

**రంగంలోకి దిగిన మున్సిపల్ యంత్రాంగం**

**యుద్ధప్రాతిపదికన ప్రారంభమైన డ్రైనేజీ పూడికతీత, నూతన నిర్మాణ పనులు**

**నెలల నాటి ఇబ్బందులకు చెక్ పెట్టడంపై స్థానికుల హర్షాతిరేకాలు**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి)** గొల్లప్రోలు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డులో గత కొన్ని నెలలుగా వేధిస్తున్న తీవ్రమైన డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మెరుపు వేగంతో స్పందించడంతో ఈ ప్రజా సమస్యకు త్వరితగతిన పరిష్కారం దొరికింది. ఆయన చూపిన ప్రత్యేక చొరవతో మున్సిపల్ యంత్రాంగం శనివారం నుంచే క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభించింది.ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డులోని ప్రధాన కాలువలలో సుదీర్ఘకాలంగా పూడిక పేరుకుపోవడంతో మురికినీరు ముందుకు వెళ్లే మార్గం లేక నిలిచిపోయింది. మురుగునీరంతా రోడ్డుపైకి ప్రవహించడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసనతో నిండిపోయింది. దీంతో అటుగా వెళ్లే ప్రజలు, వాహనదారులు, ముఖ్యంగా స్థానిక నివాసితులు నరకయాతన అనుభవించారు. దోమల వ్యాప్తి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దారుణ పరిస్థితిపై స్థానికులు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావుకు ఫిర్యాదు చేశారు.

**క్షేత్రస్థాయిలో పర్యటించి.. అధికారులను పరుగులు పెట్టించిన గుండ్ర సుబ్బారావు**

సమస్య తీవ్రతను గమనించిన గుండ్ర సుబ్బారావు గురువారం వెంటనే రంగంలోకి దిగారు. బాధితులకు అండగా నిలుస్తూ కాలువలు, రోడ్డు పరిసరాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను స్వయంగా ఘటనా స్థలానికి రప్పించి, ప్రజలు పడుతున్న ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు చూపించారు. అంతేకాకుండా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య తీవ్రతను వివరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని గట్టిగా కోరారు.

**శనివారం నుంచే యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం**

రాజకీయ నాయకుడిగా ఆయన చూపిన చొరవ, అధికారులపై తెచ్చిన ఒత్తిడి వెనువెంటనే ఫలితాన్ని ఇచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో శనివారం ఉదయం నుంచే మున్సిపల్ సిబ్బంది సదరు రోడ్డులో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు, పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. ఈ సమస్యకు తాత్కాలిక ఉపశమనం కాకుండా, శాశ్వత పరిష్కారం చూపేలా కొత్త డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు.తమ సమస్యపై మెరుపు వేగంతో స్పందించి, అధికారులను కదిలించి పనులు మొదలు పెట్టించిన టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావుకు స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సుబ్బారావు చూపిన చొరవపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అలాగే త్వరితగతిన స్పందించి పనులు ప్రారంభించిన మున్సిపల్ అధికారులకు కూడా ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# గొల్లప్రోలులో ముద్రగడ పద్మనాభం కి ఘన నివాళి








**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి)** గొల్లప్రోలు,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, మాజీ ఎంపీ ముద్రగడ పద్మనాభం గొల్లప్రోలు పట్టణంలో శనివారం ఉదయం అత్యంత ఘనంగా నివాళులు అర్పించారు. గొల్లప్రోలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఈ శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించబడింది. శనివారం ఉదయం 9:00 గంటలకు స్థానిక దివంగత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు పార్టీ శ్రేణులు, ,ముద్రగడ పద్మనాభం అభిమానులు భారీగా చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి, కన్నీటితో అశ్రునివాళి ఘటించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన రాజకీయాల్లో చూపిన నిబద్ధత, విలువలు, మరియు రాజీలేని పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల కోసమే తన జీవితాన్ని, ఆర్థిక వనరులను ధారపోసిన మొండిఘటంగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని గుర్తుచేసుకున్నారు.

**తీరని లోటు.. ప్రజా హృదయాల్లో చిరస్మరణీయం**

ముద్రగడ పద్మనాభం అకాల మరణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలకే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాల్లోని తీరని లోటని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదవులు, అధికారాల కంటే సొంత వ్యక్తిత్వానికే ఆయన పెద్దపీట వేశారని కొనియాడారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ప్రజల గుండెల్లో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని భావోద్వేగంగా మాట్లాడారు.

**తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు**

ఈ శ్రద్ధాంజలి ఘటనా కార్యక్రమంలో గొల్లప్రోలు పరిసర ప్రాంతాల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ముద్రగడ పద్మనాభం అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వారంతా ముద్రగడ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## అద్భుతమైన కార్యక్రమానికి గ్రామస్తులు సహాకారం!..

ప్రధానోపాధ్యాయురాలు ఎం సుబ్బమ్మ!..



**వి.ఆర్.పురం,జులై18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**అద్భుతమైన కార్యక్రమానికి గ్రామస్తులు శ్రీకారంచుట్టారు.వివరాలుఈవిధంగా,వరరామచంద్రాపురం,మండలపెద్దమట్టపల్లి,పంచాయతీ లోని మోడల్ ప్రైమరీ స్కూల్లో నిలిచిన వర్షపు నీటిని,మట్టితో చదునుచేసి సమస్యను పరిష్కరించిన గ్రామస్తులు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దమట్టపల్లి మోడల్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో గతకొన్నిరోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా నీరునిలిచిపోయింది. దీనివల్ల పాఠశాలకు వచ్చేచిన్నారి విద్యార్థులు లోపలికి వెళ్లడానికి, ఆడుకోవడానికి తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు.విద్యార్థుల పడుతున్న కష్టాలను గమనించిన పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్,సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు తక్షణమే స్పందించారు.అందరూ ఒకతాటిపైకివచ్చి,శ్రమదానంతో ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తెప్పించి,పాఠశాల ఆవరణను పూర్తిగాచదునుచేశారు.దీంతో నిలిచిపోయిన నీటిసమస్య తొలగిపోయి,పాఠశాల ఆవరణ తిరిగిసాధారణ స్థితికి చేరుకుంది. కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయురాలు, "విద్యార్థుల ఇబ్బందులను తమ ఇబ్బందులుగా భావించి, అడిగిన వెంటనే స్పందించి ట్రాక్టర్ల సహాయంతో మట్టినితోలి సమస్యను పరిష్కరించిన గ్రామస్తులకు,తల్లిదండ్రులకు, పేరెంట్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.తెలిపారు మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎమ్. సుబ్బమ్మ,ఉ ఉపాధ్యాయ బృందం.పాఠశాల అభివృద్ధికి మరియు పిల్లలసంక్షేమానికి గ్రామంనుండి ఇలాంటి సహకారం లభించడంఎంతో అభినందనీయమని పాఠశాల సిబ్బంది కొనియాడారు.

## తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రాంతంలో!.. కొత్తపల్లి ప్రాంతంలో ఇవ్వండి!..

పోలవరం నిర్వాసితులు!..



**వి.ఆర్.పురం,జులై18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**బలవంతంగా తరలిస్తే ఊరుకునేది లేదని, వరరామచంద్రాపురం, పోలవరం నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తంచేశారు.శనివారం మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.పునరావాసంకొరకు అధికారులు ఇటీవల కృష్ణాజిల్లా, తిరువూరు పరిసర ప్రాంతాలకు నిర్వాసితులనుతీసుకువెళ్లారని, అక్కడభూములను చూపించడం జరిగిందని,అక్కడ భూభాగం నివాసగృహాలకు అనుకూలంగా లేవని అసహనం వ్యక్తం చేశారు.అలాగే నీటిసౌకర్యం,ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగా ఉన్నందున,మాకు ఆప్రాంతంలో పునరావాసం వద్దని,వరరామచంద్రాపురం, నిర్వాసితులు తెలియజేశారు. కృష్ణాజిల్లా కాకుండా మాకు తూర్పుగోదావరి జిల్లా,గోకవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న కొత్తపల్లి గ్రామ రైతులుభూములు ఇవ్వటానికి అనుకూలంగా ఉన్నందున, మాకుఆప్రాంతాన్ని చూపించి మాకుపునరావాసం కల్పించాల్సిందిగా అధికారులునుకోరుతున్నామన్నారు.అలాకాకుండాబలవంతంగా మమ్ములను కృష్ణాజిల్లా తిరువూరు ప్రాంతంలో పునరావాసం కల్పించడానికి ప్రయత్నంచేస్తే మేమువెళ్లడానికి సిద్ధంగా లేవని అలాతరలించడానికి ప్రయత్నం చేస్తే మేము పోరాటానికి కూడా సిద్ధంగాఉన్నామని, నిర్వాసితులు పేర్కొన్నారు.ఇప్పటికే వరరామచంద్రాపురం, గ్రామం నుండి సుమారు 300 మంది వన్ టైం సెటిల్మెంట్ పెట్టుకున్నారనితెలిసింది.మిగతా 500 మంది నిర్వాసితులు గోకవరం ప్రాంతానికి వెళ్లడానికి వారి అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారని,మాకు నివాసయోగ్యమైనతూర్పుగోదావరి జిల్లా గోకవరం,ప్రాంతాల్లో పునరావాసం కల్పించి న్యాయం చేయాల్సిందిగా అధికారులను కోరుచున్నాము.

## ఆభూములు పోలవరం నిర్వాసితులకు ఇవ్వాలని కోరాం!..



**వి.ఆర్.పురం,జులై18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**తిరువూరు ఆర్డీవో, ఏ కుమార్,కలిసి వరరామచంద్రా పురం,గ్రామ ప్రజలకు, గంపలగూడెం, మండలంలోని పెనుగొలను, గ్రామంలో పోలవరంనిర్వాసితులకు,చూపించిన భూములు నివాసయోగ్యంగా ఉన్నాయని రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా ఉన్నాయని, ఆభూములను, మాగ్రామపోలవరం నిర్వాసితులకు కేటాయించాలని కోరామ, నివివరించారు.తిరువూరు,కి దగ్గరగా, విజయవాడ, 60 కిలో మీటర్ల చేరువగా,మధిర రైల్వేస్టేషన్ 7కీలో మీటర్ల దూరంలో,హైవే గ్రీన్ ఫీల్డ్ 5 కిలో మీటర్లు మాత్రమే, నీరు పుష్కలంగా ఉంది,వ్యవసాయ పనులకు డోకాలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీమండల అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, సూరి,శ్రీధర్, అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో మిగులు సీట్లు- దరఖాస్తుల ఆహ్వానం

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 2026–27 విద్యా సంవత్సరానికి గాను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలముమ్మిడివరం(తాణేల్లంక) గురుకుల బాలికల పాఠశాలలో మిగులు సీట్లు భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది సీట్లు ఖాళీ వివరాలు ఐదవ తరగతి ఎస్సీ కేటగిరిలో– 17, ఆరవ తరగతి ఓసి క్యాటగిరి లో –2, ఎస్టి క్యాటగిరిలో –3, ఏడవ తరగతి ఎస్సీ కేటగిరిలో –3, అలాగే జూనియర్ ఇంటర్ లో సీనియర్ ఇంటర్లో ఖాళీలు ఉన్నాయి అని పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి శకుంతల తెలియజేశారు ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు సర్టిఫికెట్స్ తో ఆఫీసు నందు సంప్రదించాలని తెలియజేశారు

## నివాస గృహాల్లోకి వర్షపు నీరు.. స్పందించని స్పెషల్ అధికారి

-- సీపీఎం ఆగ్రహం





**కూనవరం, జూలై 18:** ప్రజా జ్యోతి మండల కేంద్రంలోని కూనవరం పంచాయతీ పాత బస్టాండ్ సెంటర్‌లో గత కొంతకాలంగా కురుస్తున్న స్వల్ప వర్షానికే నిరుపేద కుటుంబమైన పుట్టి గణపతి ఇంటిలోకి వర్షపు నీరు చేరుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీపీఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు ఆరోపించారు. ఈ సమస్యపై పలుమార్లు స్థానిక పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ అధికారికి వినతులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. నిల్వ నీరు బయటకు వెళ్లేలా ప్రత్యామ్నాయ మార్గాలు సూచించినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసిత ప్రజల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, ఈ ప్రాంతాన్ని విడిచివెళ్లేలోపు కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్లా, పుట్టి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు ఇచ్చే రక్తం దానం మరొకరికి ప్రాణదానం

**గుంతకల్లు జులై 18 (ప్రజా జ్యోతి):** శనివారం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రాందాస్ అనే పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా మరియు గుంతకల్లు రైల్వే ఆస్పత్రి నందు దీప్తి అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరమై కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా




రక్తదాతలు గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ముఖ్య సభ్యు లు వైటి చెరువు ఏ పాజిటివ్ కరెంట్ విజయ్ కి మరియు మోదీనాబాద్ ఆటో డ్రైవర్ కె.పి శాంతయ్యకి సమాచా రం ఇవ్వగా వెంటనే ఇద్దరు స్పందించి గోపి బ్లడ్ బ్యాంకు కి వచ్చి రక్తదానం చేశారు రక్తదానం చేసిన ఇద్దరు రక్తదాతలకు మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండు నూరేళ్లు ఆయుష ఆరోగ్యం బాగుండాలని మనసు పూర్తిగా కోరుకుం టున్న లెజెండ్ టీం ఈరోజుతో ఏ పాజిటివ్ విజయ్ 54వసారి రక్తదానం మరియు బి పాజిటివ్ శాంతయ్య 15వసారి రక్తదానం చేశారు. ఈ రక్త దానంలో కార్యక్రమం లో చిప్పగిరి విద్య కమిటీ చైర్మన్ బోయ నాగరాజు, రిటైర్డ్ ఆర్మీ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్‌లో శాశ్వత అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి అడుగులు

స్థల పరిశీలన, భూమి కొలతలు చేపట్టిన రెవెన్యూ అధికారులు



**ఎటపాక, జూలై 18 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో శాశ్వత అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి చర్యలు వేగం పుంజుకున్నాయి. గతంలో స్థానిక జనసేన నాయకులు ఎటపాక తహసీల్దార్ కె. శ్రీనివాస రావుకు అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ వినతిపై స్పందించిన తహసీల్దార్ ఆదేశాల మేరకు శనివారం వీఆర్వో దేవయ్య, సర్వేయర్ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని స్థలాన్ని పరిశీలించి భూమి కొలతలు చేపట్టారు. స్థల అనుకూలతను పరిశీలిస్తూ అవసరమైన వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాపోలు కుమారస్వామి, మద్దెల లక్ష్మణ్, బొడ్డు నాగేంద్రబాబు పాల్గొని శాశ్వత అంగన్వాడి కేంద్రం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## నేడు భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన.

**హొళగుంద, జూలై 18, ప్రజా జ్యోతి న్యూస్:** హొళగుంద మండల కేంద్రంలో శ్రీ భక్త కనకదాసు నూతనవిగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కురవ సంఘం నాయకులు కురవ సంఘం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దర్గన్న, యువ నాయకులు నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ కురవ కులస్తుల అరాధ్యదైవం అయిన భక్త కనకదాసు నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నేడు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని మండలంలోని కురవ సంఘం



నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని కురవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వందవాగలి మాజీ సర్పంచ్ శేషన్న, డిసి బజ్జన్న, చాగప్ప, భీమన్న, నందీష్, నాగరాజు, గాదిలింగప్ప, బొజ్జప్ప, గర్జప్ప, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ప్రకృతిని రక్షించడం మన బాధ్యత

- ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డా భాస్కర్ నాయుడు



**బుక్కపట్నం: ప్రజా జ్యోతి న్యూస్: జూలై 18:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:బుక్కపట్నం బుచ్చయ్యగారిపల్లి సమీపంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి విద్య–బాధ్యత ప్రకృతి–గమ్యం మరియు ఆరోగ్య సంరక్షణ అనే అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత ప్రభుత్వ లక్ష్యం విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది లాంటిదని కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా వివేకం, క్రమశిక్షణను నేర్పేదే నిజమైన విద్య అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క బాలికకు నాణ్యమైన విద్యను అందించి వారిని స్వయంసమృద్ధి గల పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు విద్యార్థుల బాధ్యత గమ్యం విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెడుతూ సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు జీవితంలో ఒక స్పష్టమైన గమ్యానీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని చేరుకోవడానికి నిరంతరం శ్రమించాలని ఆకాంక్షించారు విద్యార్థి దశలో మానసిక ప్రశాంతత ఏకాగ్రత చాలా అవసరమని చెప్తూ యోగా మరియు ప్రాణాయామం యొక్క విశిష్టతను డా భాస్కర్ నాయుడు విద్యార్థినులకు వివరించారు కేవలం చెప్పడమే కాకుండా విద్యార్థినుల చేత వివిధ రకాల ఆసనాలను మరియు ప్రాణాయామాన్ని స్వయంగా చేసి చూపించి వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రాక్టికల్‌గా వివరించారు అంతేకాకుండా మానవ మనుగడకు ప్రకృతి ఎంత ప్రాధాన్యమైనదో వివరిస్తూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణను తమ బాధ్యతగా భావించాలన్నారు మొక్కలు నాటడం ఉన్న వాటిని రక్షించడం ప్లాస్టిక్ నివారణ నీటి పొదుపు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు డా భాస్కర్ నాయుడు స్ఫూర్తిదాయక ప్రసంగం యోగా ప్రదర్శన విద్యార్థినులలో ఎంతో ఉత్సాహాన్ని ప్రేరణను నింపాయి ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థికి చేరాలని ఉపాధ్యాయులు ఆఖరి సందేశం చేశారు

## మొదటి ప్రయత్నంలోనే 'నీట్'లో సత్తా చాటిన గొల్లప్రోలు విద్యార్థిని

**ఆల్ ఇండియా 11,445వ ర్యాంక్, ఓబీసీ కేటగిరీలో 5,188వ ర్యాంక్ సాధించిన పలకా షణ్ముఖ ప్రీతి!**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు కష్టపడి కాదు... ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించింది గొల్లప్రోలుకు చెందిన పలకా షణ్ముఖ ప్రీతి. జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో ఆమె అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. కఠినమైన పోటీ ఉండే ఈ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ మార్కులు, ర్యాంకు సాధించి సొంత ఊరికే కాకుండా జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.

**మార్కుల సునామీ.. జాతీయ స్థాయి ర్యాంకులు**

గొల్లప్రోలులోని మార్కండేయపురానికి చెందిన పలకా షణ్ముఖ ప్రీతి నీట్ పరీక్షలో 720 మార్కులకు గాను 596 మార్కులు సాధించి తన సత్తా చాటింది. జాతీయ స్థాయిలో 11,445వ ర్యాంకు కైవసం చేసుకుంది. అలాగే ఓబీసీ-ఎన్‌సీఎల్ కేటగిరీలో 5,188వ ర్యాంకు సాధించి మెడికల్ సీటును దాదాపు ఖరారు చేసుకుంది. షణ్ముఖ ప్రీతి మొదటి నుంచి చదువులో టాపర్‌గా రాణిస్తోంది. పదో తరగతి లో 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. ఇంటర్మీడియట్ సి. బి. ఎస్ . ఈ ఇంటర్‌లోనూ అదే పంథాను కొనసాగిస్తూ 446 మార్కులు సాధించింది. తన విజయంపై షణ్ముఖ ప్రీతి ఆనందం వ్యక్తం చేస్తూ.. "చదువును ఎప్పుడూ ఒత్తిడిగా భావించలేదు. కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివాను. కళాశాలలో అధ్యాపకులు బోధించే సిలబస్‌ను ఒక ప్రణాళిక ప్రకారం ఎప్పటికప్పుడు పూర్తి చేసేదాన్ని. రోజువారీ లక్ష్యాలను పెట్టుకుని చదవడం వల్లే మొదటి ప్రయత్నంలోనే ఈ ర్యాంకు సాధించగలిగాను" అని తన విజయ రహస్యాన్ని పంచుకుంది.

**ఉపాధ్యాయ దంపతుల కుమార్తె షణ్ముఖ ప్రీతి**

తల్లిదండ్రులు ఇద్దరూ విద్యాశాఖలోనే సేవలందిస్తున్నారు. తండ్రి సత్యనారాయణ గొల్లప్రోలులో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తుండగా, తల్లి అరుణాదేవి చేబ్రోలు ఎస్సీ పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులు కావడంతో ఇంట్లో చదువుకునే వాతావరణం లభించిందని, వారి ప్రోత్సాహం మరువలేనిదని ప్రీతి తెలిపింది. మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన షణ్ముఖ ప్రీతిని మార్కండేయపురం గ్రామస్తులు, స్థానిక విద్యావేత్తలు, బంధువులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

-- సీపీఎం డిమాండ్

**కూనవరం, జూలై 18 ( ప్రజా జ్యోతి ):** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పోలవరం జిల్లా కూనవరం మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం కూనవరం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సీపీఎం మండల నాయకుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ, గోదావరి, శబరి, సీలేరు నదులు మండలంలో ప్రవహిస్తున్నప్పటికీ స్థానిక రైతులకు సాగునీటి సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జూన్ నెల నుంచి వర్షాలు లేక గిరిజన రైతులు సాగు ప్రారంభించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు లేకపోవడంతో మెట్ట భూముల రైతులు పూర్తిగా వర్షాలపైనే ఆధారపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా పోలవరం నిర్వాసిత రైతులకు పూర్తి సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో పాడి పశువులు, సోలార్ లేదా



విద్యుత్ బోర్ల ద్వారా సాగునీటి సదుపాయం, విత్తనాలు--ఎరువులు--పురుగుమందులు పూర్తి సబ్సిడీతో అందించడంతో పాటు పోడు భూముల్లో పండే పంటలకు కూడా పంటల బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరరావు, నాయకులు బాబు బొౌద్రయ్య, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, తెల్లం తమ్మయ్య, ఎంపీటీసీ ధర్మాల అమ్మోజి, మహిళా సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలశుభ్రత అందరి బాధ్యత!..

**సా,సా,పో గ్రాములో!..**

**రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..**





**వి.ఆర్.పురం,జులై18(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్,వివరించారు. శనివారం, రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో,డాక్టర్ నీలు ఫర్,ఆధ్వర్యంలో పెద్దమట్టపల్లి, పంచాయతీ పరిధిలో నాగేంద్రపురం, బూరుగువాడ గ్రామాలలో రెండవవిడత దోమలుమందు పిచకారి ఐ.ఆర్.ఎస్, స్ప్రేయింగ్ ఏ.సి.ఎం,5%మొదలు పెట్టటం జరిగిందని, వివరించారు. మలేరియా ప్రభావిత గ్రామాలలో ప్రజలందరూ దోమలమందు పిచకారికి సహకరించి లోపల అన్ని గదులకు దోమలమందు పిచకారి చేయించు కోవాలని సూచించారు. దోమల తెరలు, వాడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,నీటి నిల్వలును తొలిగించాలని,వివరించారు. రేఖపల్లి,పి. హెచ్. సి,లో డాక్టర్ నీలుఫర్,సా సా, ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందిని వివరించారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్, భద్రకాళి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,సత్యనారాయణ పాల్గొన్నారు

## చిన్నతనం నుండే క్రీడాకారులను తయారు చేయండి

**రాష్ట్రానికి ఖండవల్లి వీరభద్రం 35 ఏళ్ల అనుభవంతో కొత్త ప్రణాళిక**



**శంఖవరం జులై 18 (ప్రజా జ్యోతి న్యూస్)** కాకినాడ పట్టణ వాసులు, 35 సంవత్సరాల వ్యాయామ ఉపాధ్యాయ అనుభవం ఉన్న లిరిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, రచయిత, సామాజిక వేత్త, రాజకీయ విశ్లేషకులు ఖండవల్లి వీరభద్రం, ఎం.ఏ, బి.పి.ఇ.డి ఆంధ్రప్రదేశ్ లో క్రీడల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించారు. "మన దేశం ఆర్థికంగా 4వ స్థానంలో ఉన్నా, ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్ లో చిన్న దేశాల కంటే వెనుకబడి ఉన్నాం. దీనికి కారణం చిన్నతనంలోనే ప్రతిభను గుర్తించకపోవడమే" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రణాళికలోని ముఖ్యాంశాలు:**

**1. గ్రామం నుండే ఎంపిక ప్రక్రియ**

3వ తరగతి పిల్లలతో గ్రామ స్థాయిలో 50మీ రన్నింగ్, బాల్ త్రో, లాంగ్ జంప్, హై స్టెప్ పోటీలు. గ్రామం ? మండలం జిల్లా రాష్ట్రం. రాష్ట్రానికి 200 మంది అబ్బాయిలు, 200 మంది అమ్మాయిలు ఎంపిక.

**2. క్రీడా పాఠశాలలు**

ఎంపికైన వారికి రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ఉచిత విద్య ఉచిత శిక్షణ.

ఉదయం 9 నుండి 1 వరకు చదువు. మిగతా సమయం క్రీడలు.

**3. మేజర్ గేమ్స్ మైనర్ గేమ్స్**

మేజర్ గేమ్స్ 8: క్రికెట్, ఫుట్ బాల్, లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ

మైనర్ గేమ్స్ 7: కో-కో, హ్యాండ్ బాల్, త్రో బాల్, రింగ్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, హాకీ, బేస్ బాల్

**4. 2026 ఫుట్ బాల్ ప్రపంచ కప్ పై ఆవేదన**

2026 లో అమెరికా, కెనడా, మెక్సికోలో 48 జట్లతో జరగనున్న ప్రపంచ కప్ కు కూడా భారత్ అర్హత సాధించలేదు. "నా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లే క్రీడల్లో కూడా అభివృద్ధి చెందాలని ఈ ప్రణాళిక తయారు చేశాను. రాష్ట్ర ప్రభుత్వం దీనిని పరిశీలించి అమలు చేయాలి" అని ఖండవల్లి వీరభద్రం, ఎం.ఏ, బి.పి.ఇ.డి కోరారు.

## తొలగించిన మంద కృష్ణ మాదిగ కాలనీ బోర్డును ఏర్పాటు చేయాలి

: ఎమ్మార్పీఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాదిగ



**గుంతకల్లు జూలై 18 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లాలోని కూరగుంట గ్రామంలో దళిత కాలనీకి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బోర్డును తొలగించడం అన్యాయమని వెంటనే తొలగించిన మందకృష్ణ కాలనీ బోర్డును పున నిర్మించాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కసాపురం వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దళితులు. మీద.దళితులపై వివక్ష దాడులు జరిగినప్పు డల్లా ఎమ్మార్పీఎస్ దళితు లు పక్షాన పోరాడి అలాగే సామాజిక కోణంలో చిన్న పిల్లల గుండెజబ్బుల ఆపరేషన్ వికలాంగులు పెన్షన్ పెంపు అలా ఇలాంటి వి అనేక విషయాలలో ప్రజా ఉద్యమాలలో పోరాటాలు చేసి కేసులు జైల్లో అనుభ వించిన. ఉద్యమాలలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఇంటి పట్టాలు గత 2008 సంవత్సరం లో41/1.లో కూరగుంట గ్రామం లో...అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు బాధిత కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. కాలనీ ప్రజలు కాలనీకి పద్మశ్రీ మందకృష్ణ పేరు పెట్టడం జరిగింది. అయితే కొందరు దళితులను వెలుగొట్టాలని ఉద్దేశంతో మందకృష్ణ బోర్డ్ను బలవంతంగా కూల్చి వేయడం జరిగింది. దీని మీద అనంతపురం జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ జరిపిన అధికారులు త్వరలో బోర్డు ఏర్పాటు చేస్తామని తాసిల్దారు, పోలీసు అధికారులు చెప్పి రెండు వారాలు దాటుతున్న ఎటు వంటి చర్యలు తీసుకోలే దు. నిందితుల మీద చర్యలు తీసుకొని బోర్డులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో అనంతపురం జిల్లా చలో కలెక్టరేటు కార్యక్రమం నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కసాపురం వెంకటేష్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దావీదు, లక్ష్మీ నారాయణ, బండ రామాంజనేయులు, తదితరులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'మిషన్ మార్చ్' కార్యక్రమ పురోగతి... విద్యార్థుల ప్రగతిపై ప్రధానోపాధ్యాయుల దిశానిర్దేశం



**హొళగుంద, జూలై 18, ప్రజా జ్యోతి న్యూస్ –** స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, 'మిషన్ మార్చ్' కార్యక్రమ పురోగతిపై ప్రధానోపాధ్యాయులు శనివారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పాఠశాల లోపల మరియు వెలుపల ఉత్తమ ప్రవర్తనను ప్రదర్శించడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు పలు నిజ జీవిత ఉదాహరణలను వివరిస్తూ వారిలో నూతనోత్తేజాన్ని నింపారు.

**బాల్యవివాహాలపై అవగాహన.. బాలికా విద్యకు ప్రాధాన్యం**

ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్ బాలికా విద్య ఆవశ్యకతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు.బాల్య వివాహాలు సమాజానికి శాపం. వీటి వల్ల బాలికలు విద్యాపరంగా, సామాజికంగా వెనకబడిపోవడమే కాకుండా తీవ్ర ఆరోగ్య సమస్యల బారిన పడతారన్నారు.బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో ఆయన విస్తృత అవగాహన కల్పించారు. 'మిషన్ మార్చ్' లక్ష్యాలను చేరుకుంటూ, రాబోయే పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల నిరీక్షణకు తెర.. బేతంచర్లలో తాగునీటి పైప్‌లైన్ పనులకు భూమిపూజ



**బేతంచర్ల: జూలై 18, (ప్రజా జ్యోతి)**రెండు దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బేతంచర్ల పట్టణంలోని రాధే శ్యామ్ స్వచ్ఛంద సంఘం కమిటీ సభ్యుల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా కీలక అడుగు పడింది. సంఘం కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శనివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.గత ఎన్నికల ప్రచార సమయంలో కమిటీ సభ్యులు తమ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న ఆమె అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ అమలులో భాగంగానే పైప్‌లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు స్థానికులు పేర్కొన్నారు.భూమిపూజ కార్యక్రమంలో రాధే శ్యామ్ స్వచ్ఛంద సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ, 20 సంవత్సరాలుగా ఎన్నో కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించలేదని, తమ సమస్యను గుర్తించి ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా చర్యలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కి, పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పైప్‌లైన్ నిర్మాణం పూర్తయితే తమ ప్రాంత ప్రజలకు శాశ్వతంగా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, సిఐ డి.వెంకటేశ్వరరావు , ఎస్ఐ రమేష్ బాబు, మండల టిడిపి కన్వీనర్ ఉన్నం, ఎల్ల నాగయ్య పట్టణ టిడిపి నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, పార్లమెంట్ ఆర్గనైజర్ కమిటీ మెంబర్స్ ఉన్నం సుధాకర్, బుగ్గన ప్రభాకర్ రెడ్డి , టిడిపి నాయకుడు భీమేశ్వర్ రెడ్డి , అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, టౌన్ క్లస్టర్ జాకీరుల్లా బేగ్ , అధికారులు , నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త పార్టీతో అనుసంధానం.. జగన్ 2.0 సూపర్ యాప్

**జగన్ 2.0 సూపర్ యాప్ పోస్టర్లను ఆవిష్కరించిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి**

**గుంతకల్లు జూలై 18 (ప్రజా జ్యోతి):** వైఎస్ఆర్సిపి కార్యకర్తను పార్టీ నాయకత్వంతో నేరుగా అనుసంధానిస్తూ సమాచార మార్పిడి, సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాలను ఒకే వేదిక పైకి తెచ్చే లక్ష్యంతో రూపొందించిన జగన్ 2.0 సూపర్ యాప్ ను శనివారం పట్టణంలోని వైవిఆర్ క్యాంపు కార్యాలయంలో వైయస్సార్సీపి గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వై వెంక రామి రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలు నేరుగా నాయకత్వానికి చేరేలా ఈ యాప్ రూపొందించబడిం దన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు, ప్రజా సమస్య లను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, సోషల్ మీడియాలో పార్టీ కార్యకర్తలకు బలమైన వేదికగా ఇది ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సోషల్ మీడియాపై ఆంక్షలు విధి స్తూ పార్టీ కార్యకర్తలను వేధిస్తోందని, అలాంటి పరిస్థితులను ఎదుర్కొనే డిజిటల్



వేదికగా జగన్ 2.0 సూపర్ యాప్ పనిచేస్తుంద న్నారు. యాప్‌లోని డిజిటల్ డైరీ ద్వారా కార్యకర్తలు వేధింపులు, సమస్యలను నమోదు చేసుకునే అవకా శం కల్పించామని తెలిపా రు. ప్రతి వైయస్ఆర్‌సీపీ కార్యకర్త, అభిమాని తప్పనిసరిగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని పిలుపుని చ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు లో పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను విస్మరించడమే కాకుండా, విద్య, వైద్యం, సంక్షేమ రంగాలను నిర్లక్ష్యం చేస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల, నియోజ కవర్గం, అనుబంధ విభాగాల




నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరినీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాను

## ఉపాధి హామీ శ్రామికుల ఆత్మీయ విందులో మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 18.** పాలకొల్లు నియోజకవర్గ ప్రజలందరినీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్నానని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోడూరు మండలం మట్టపర్రు లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో శనివారం జరిగిన ఉపాధి హామీ శ్రామికుల ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు ఉపాధి హామీ శ్రామిక మహిళలు పాల్గొన్న వివిధ ఆటల పోటీలను తిలకించారు. ఉత్సాహ భరితంగా పోటీలలో మంత్రి రామానాయుడు నవ్వుతూ తన మాటలతో తన మాటలతో వారిని నవ్విస్తూ గంటన్నర సేపు వారి మధ్య ఉల్లాసంగా గడిపారు. వివిధ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు లక్కీ డిప్పులో గెలుపొందిన 20 మంది మహిళలకు చీరలు అందజేశారు. ఉపాధి హామీ మేట్ లకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామికులకు అన్ని గ్రామాలలో పనిచేసిన అన్ని రోజులు మజ్జిగ పంపిణీ చేయించామని అన్నారు. ఈ ఏడాది మహిళలను మరింత ఉత్సాహపరచాలని ఉపాధి హామీ పనులు చేసిన వారికి మరింత ఉల్లాసంగా గడిపే అవకాశం కల్పించాలని ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గాలలో అన్ని గ్రామాలలోనూ ఈ ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని ఎంతో చక్కగా ఉపాధి హామీ శ్రామికులు



స్థానిక నాయకులు బాగా ఈ ఆత్మీయ ఇందులో భాగస్వామ్యులవుతున్నారని మంత్రి తెలిపారు. అందరినీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఆత్మీయ విందుల్లో పాల్గొంటున్నానని తన స్వగ్రామమైన అగర్తి పాలెంలో జరిగిన శ్రామికుల ఆత్మీయ విందుకు తన కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యానని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో మంచి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పదవులు శాశ్వతం కాదని చేసిన మంచి పనులే చిరస్థాయిగా గుర్తుంటాయని నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపదం లో ఉంచటానికి అహర్నిశలు పని చేస్తున్నాని తెలిపారు మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్రీనివాస్ మాట్లాడుతూ రామానాయుడు నిరంతర శ్రామికులుగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు.రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మాది పాలకొల్లు అని చెప్పగానే మీది



మంత్రి రామానాయుడు నియోజకవర్గమా అని అడగటం ఎందరికో ఆనందం కలుగుతున్నాదన్నారు. మట్టపర్రు గ్రామ అభివృద్ధికి అవసరమైన రెండు వంతెనలు మంత్రి నిమ్మల మంజూరు చేశారని నిర్మాణం జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారి పునర్నిర్మాణానికి హామీ ఇచ్చారన్నారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమం లో క్లస్టర్ ఇన్చార్జి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మండల టిడిపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు కార్యదర్శి శీలం శ్రీనివాస్ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కేతా హరికృష్ణ స్థానిక మండల టిడిపి నాయకులు ఎల్లమెల్లి వెంకట్రావు దేవరపు దొరబాబు పాలా నాగలక్ష్మి మేడిశెట్టి బుజ్జి రాంజీ అంబేద్కర్ కుక్కల మునీంద్ర రావు దేవరపు దొరబాబు జనసేన నాయకులు వాస్మూరి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మీయ విందు జరిగింది.

## పరిసరాలశుభ్రత అందరి బాధ్యత!..

**సా,సా,పో(గ్రాములో!..**

**రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..**

**వి.ఆర్.పురం,జులై18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్,వివరించారు.శనివారం, రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో,డాక్టర్ నీలు ఫర్,ఆధ్వర్యంలో పెద్దమట్టపల్లి, పంచాయతీ పరిధిలో నాగేంద్రపురం, బూరుగువాడ గ్రామాలలో రెండవవిడత దోమలుమందు పిచకారి ఐ.ఆర్.ఎస్, స్ప్రేయింగ్ ఏ.సి.ఎం,5%మొదలు పెట్టటం జరిగిందని, వివరించారు.మలేరియా ప్రభావితగ్రామాలలో ప్రజలందరూ దోమలమందు పిచకారికి సహకరించి లోపల అన్ని గదులకు దోమలమందు పిచకారి చేయించు కోవాలని సూచించారు. దోమల తెరలు,వాడాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలును తొలిగించాలని,వివరించారు. రేఖపల్లి,పి.హెచ్.సి,లో డాక్టర్ నీలుఫర్,సా సా, ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందిని వివరించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్, భద్రకాళి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు



# గొల్లప్రోలు హత్య కేసు ఛేదించిన పోలీసులు

**:నలుగురు నిందితుల అరెస్టు**

**మద్యం కొనుగోలు వివాదమే హత్యకు దారి.. కత్తితో పొడిచి హత్య చేసిన ప్రధాన నిందితుడు -- పోలీసుల వెల్లడి**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన లింగం అర్జున్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడితో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, జూలై 14న గొల్లప్రోలు ఎస్సీ కాలనీకి చెందిన లింగం అర్జున్ కత్తిపోటుకు గురై తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు వెంటనే పిఠాపురంలోని కార్తికేయ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి సుమారు 10:45 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య లింగం సంధ్య ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో 112/2026 కింద భారతీయ న్యాయ సంహిత (దీఛీూ) సెక్షన్ 103(1) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసు దర్యాప్తును పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాసు చేపట్టగా, కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ప్రత్యేక పర్యవేక్షణలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టారు.దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. హత్య జరిగిన రోజున మృతుడు అర్జునుడు మరియు మొదటి నిందితుడు బచ్చల మారుతి పవన్ (కళ్యాణ్) తమ స్నేహితులతో కలిసి దారపల్లి వాటర్ ఫాల్స్‌కు వెళ్లిన సమయంలో మద్యం కొనుగోలు విషయంలో



వాగ్వాదం జరిగింది. అనంతరం గొల్లప్రోలు చేరుకున్న తర్వాత ఎం.పీ.డీ.ఓ. కార్యాలయం సమీపంలోని వైన్ షాప్ వద్ద మళ్లీ ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.ఈ సమయంలో మృతుడు అర్జునుడు ప్రధాన నిందితుడు కళ్యాణ్‌ను, అతని తల్లిని అసభ్య పదజాలంతో దూషించడంతో కళ్యాణ్ తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, అర్జునుడు ఆర్థికంగా స్థిరపడటం, ఎస్సీ పేటలో అతని ప్రభావం పెరగడం కూడా ద్వేషానికి కారణమైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.దదీంతో ముందస్తు పథకం ప్రకారం ప్రధాన నిందితుడు తన స్నేహితులతో కలిసి రాత్రి సుమారు 8:15 గంటలకు అర్జున్ ఇంటికి వెళ్లి, క్షమాపణ చెప్పడానికి వచ్చినట్లు నమ్మించి అతడిని కౌగిలించుకుని తన వద్ద ఉన్న కత్తితో పొట్ట భాగంలో బలంగా పొడిచాడు. ఈ ఘటనలో మిగిలిన నిందితులు హత్యకు ప్రేరేపించడం, ఆయుధాన్ని సమకూర్చడం నేరానికి సహకరించడం వంటి పాత్ర పోషించినట్లు సీఐ. శ్రీనివాస్ తెలిపారు.ఈ కేసులో బచ్చల మారుతి పవన్ (కళ్యాణ్), కారి కుమార్ రాజా బొడపాటి నానిబాబు , చెల్లి ఆనంద్ కుమార్ ఆపిల్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వీరిని రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపారు. కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## మా భాష మాకు ముద్దు......
## పర భాష మాకు వద్దు.......

మా భాషను మేం కాపాడుకుంటాం......మా చట్టాలను మేము రక్షించుకుంటాం....

విశ్వ కోయ(గోండి)భాష దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా జరపాలని ప్రచారం.....

ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సోడే.ముత్తయ్య



**కూనవరం,జులై18( ప్రజా జ్యోతి )** జులై 21న ప్రపంచవ్యాప్తంగా జరగబోయే విశ్వ కోయ గోండి భాష దినోత్సవం ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ఘనంగా జరుపుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సోడే ముత్తయ్య ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ కన్నతల్లి మన మాతృభాష రెండు ఒకటేనని,మాతృభాషను మర్చిపోతే అన్నతల్లిని మర్చిపోయినట్టేనని, భాష బ్రతికుంటేనే ఆదివాసీ సమాజం బ్రతికి ఉంటుందని, భాషను బ్రతికించుకుందాం జాతిని బ్రతికించుకుందాం చట్టాలు హక్కులను బ్రతికించుకుందాం అంటూ ప్రజల్లో అవగాహన చేపట్టారు. 1/70 చట్టం ప్రమాదంలో ఉందని దానికోసం ఆదివార సంఘాలు ఆదివాసి ప్రజానికం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తుష్టి. రమేష్, పొడియం. బజారు, మోసం నాగయ్య, ముచ్చిక చంద్రావు, శ్యామల.లింగారావు, ముచ్చిక, రాముడు, కుంజ రంగమ్మ, కుంజా.చెల్లమ్మ, కారం అప్పారావు,శ్యామల రామిశెట్టి, శ్యామల కన్నయ్య, శ్యామల సూర్యం, సోడె.లచ్చయ్య,తుష్టి. భీమయ్య, వంజం. చంద్రావు, బొడ్డు రాజమ్మ, వెట్టి సుబ్బారావు, ముచ్చిక.అప్పారావు పండా.రాముడు, పూసం రాజమ్మ, ముచ్చిక బుజ్జి. పూసం వెంకటేశ్వర్లు, జబ్బ నారాయణ, వంజం. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

గ్రామంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన కూటమి నాయకులు

2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రతిజ్ఞ



**ఎటపాక, జూలై 18 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని గ్రామ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. షాపుల యజమానులు చెత్తను ఒక పద్ధతి ప్రకారం నిల్వ చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని వివరించారు. ఇంటింటి నుంచి వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణమే స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు పునాది అని పేర్కొన్నారు. అనంతరం 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధిద్దాం అంటూ గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొమ్ము వెంకటేష్, తంత్రపల్లి సత్యనారాయణ, కందుల గోపాలు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వీరభద్రం, సూరిశెట్టి సత్యనారాయణ, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేతంచర్ల లో ఎంఆర్ఎఫ్ ప్లాంట్ ను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజా కుమారి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు



**బేతంచర్ల, జూలై 18,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలో ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు మరో కీలక అడుగు పడింది. నగర పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) ప్లాంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించగా, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజా కుమారి రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రమైన పట్టణాల నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. ఎంఆర్ఎఫ్ ప్లాంట్ ద్వారా తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి పునర్వినియోగానికి అనువైన పదార్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల డంపింగ్ యార్డులపై భారం తగ్గి కాలుష్య నియంత్రణకు దోహదపడుతుందన్నారు.ప్రతి ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం ద్వారా స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న స్వచ్ఛత కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, హరిత ఆంధ్రప్రదేశ్‌ను అందించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, బేతంచర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు, తహసీల్దార్ నాగమణి, ఎస్సై రమేష్ బాబు, మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టిడిపి పట్టణ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి కృష్ణవర్ధన్ రెడ్డి , పార్లమెంట్ ఆర్గనైజర్ కమిటీ మెంబర్స్ బుగ్గన ప్రభాకర్ రెడ్డి ఉన్నం సుధాకర్ , టౌన్ క్లస్టర్ జాకీరుల్లా బేగ్ ,టిడిపి నాయకుడు భీమేశ్వర్ రెడ్డి తిరుమలేష్ చౌదరి వార్డ్ కౌన్సిలర్లు రామాంజనేయులు రాంగోపాల్ నంద్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నాగ మోహన్ రెడ్డి బేతంచర్ల బిజెపి నాయకుడు రమేష్ రాయల్ కొములపల్లె టిడిపి నాయకుడు రామదాస్ రహిమాపురం టిడిపి నాయకుడు మధు యాదవ్ హుసేనాపురం టిడిపి నాయకుడు వెంకటేశ్వర రెడ్డి రంగాపురం టిడిపి నాయకులు వారాల రాముడు లోడ్డ రామమద్దయ్య నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడ్డ శేఖర్ ,ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరిలో ఘోర విషాదం.. చేపల వేటకు వెళ్లి ఐదుగురు జలసమాధి

గోదావరి ఒడిలో ఐదు కుటుంబాల కన్నీటి గాథ

నవ్వుతూ వెళ్లిన అడుగులు... కన్నీటి జ్ఞాపకాలయ్యాయి

ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు మృతితో గొమ్ముకొత్తగూడెంలో విషాద ఛాయలు

ఆరుగురు ప్రాణాలతో బయటపడగా.. యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు

చింతూరు ఏఎస్పీ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో సహాయక చర్యలు

బంధువుల రోదనలతో మార్మోగిన గోదావరి తీరం

















**ఎటపాక, జూలై 18 (ప్రజాజ్యోతి):** జీవనోపాధి కోసం చేపల వేటకు వెళ్లిన అమాయక ఆదివాసీలను గోదావరి నది కబళించిన విషాద ఘటన పోలవరం జిల్లా ఎటపాక మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఉదయం ఇంటి నుంచి నవ్వుతూ వెళ్లిన ఐదుగురు సాయంత్రానికి శవాలుగా తిరిగి రావడంతో గొమ్ముకొత్తగూడెం గ్రామం శోకసంద్రంగా మారింది. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం ఆ ప్రాంత ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బాధిత కుటుంబాల రోదనలు, కన్నీరుమున్నీరైన బంధువుల ఆర్తనాదాలతో గోదావరి తీరం హృదయవిదారక దృశ్యాలకు వేదికైంది.

### జీవనోపాధి కోసం వెళ్లి తిరిగి రాని ప్రయాణం

పోలవరం జిల్లా ఎటపాక మండలం త్రిపురపెంటవీడు (తోటపల్లి) పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామ సమీపంలోని గోదావరి నదికి గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన 11 మంది ఆదివాసీలు శనివారం ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో చేపల వేట కోసం వెళ్లారు. నదిలో చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ లోతైన ప్రాంతంలోకి వెళ్లడంతో ఒక్కసారిగా నీటి ప్రవాహంలో చిక్కుకున్నారు. ప్రాణాల కోసం అందరూ పోరాడినా, వారిలో ఆరుగురు ధైర్యం చేసి ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. అయితే మిగిలిన ఐదుగురు ప్రవాహంలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు.

### ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు మృతి

ఈ ప్రమాదంలో ఊకె లక్ష్మి (37), ఊకె సుశీల (37), బాసిబోయిన బాలరాజు (40), తుర్రం భారతి (40), ఊకె రమేష్ (37) మృతి చెందారు. వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడం, ముగ్గురు మహిళలు ఉండడం మరింత విషాదాన్ని మిగిల్చింది. చిన్నారులను, కుటుంబ సభ్యులను దిక్కులేని వారిగా మార్చిన ఈ ఘటన స్థానిక ప్రజలను కలచివేసింది.

### వెంటనే రంగంలోకి దిగిన అధికారులు

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే చింతూరు ఏఎస్పీ బి. హేమంత్ కుమార్, ఎటపాక సీఐ వి. కృష్ణ, ఎస్సై జి. అప్పలరాజు పోలీసు సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టారు. రెవెన్యూ, స్థానిక సచివాలయ సిబ్బంది, స్థానిక మత్స్యకారులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

### సమావేశం రద్దు చేసుకుని ఘటనాస్థలికి తహసీల్దార్

అధికారిక సమావేశం కోసం రంపచోడవరం వెళ్తున్న తహసీల్దార్ కె. శ్రీనివాసరావుకు ఘటన సమాచారం అందగానే తన ప్రయాణాన్ని మధ్యలోనే విరమించుకుని వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

### గంటల తరబడి గాలింపు... చివరకు లభ్యమైన మృతదేహాలు

ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్థానిక మత్స్యకారులు గంటల పాటు శ్రమించి గోదావరిలో గాలింపు చేపట్టగా గల్లంతైన ఐదుగురి మృతదేహాలను ఒకదాని తర్వాత ఒకటిగా వెలికితీశారు. మృతదేహాలను బయటకు తీస్తున్న సమయంలో అక్కడున్న కుటుంబ సభ్యుల రోదనలు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. అనంతరం పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ఈ ఘటనపై ఎటపాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గాలింపు, సహాయక చర్యల్లో వి.ఆర్.పురం ఎస్సై సాద్విక్, కూనవరం ఎస్సై బి. రామకృష్ణ, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

### గోదావరి ఒడిలో కన్నీటి కథ...

ఉదయం జీవనోపాధి కోసం చేపల వేటకు వెళ్లిన ఐదుగురు సాయంత్రానికి శవాలుగా తిరిగి రావడం ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది. ఒకే గ్రామానికి చెందిన ఐదు కుటుంబాల్లో వెలుగులు ఆరిపోగా, చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలయ్యారు. బంధువుల రోదనలు, గ్రామస్తుల కన్నీళ్లు, గోదావరి తీరం నిండా అలుముకున్న విషాదం చూసిన ప్రతి ఒక్కరి హృదయం భారమైంది. జీవనాధారమైన గోదావరే ఐదు నిండు ప్రాణాలను బలితీసుకోవడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణ ఘటన ఆ గ్రామ చరిత్రలో ఎప్పటికీ చెరగని విషాదంగా మిగిలిపోనుంది.

# పిఠాపురంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కీలక ముందడుగు

ప్రతిపాదిత ప్రాంతంలో సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి



**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీ అయిన పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. శనివారం విజయవాడ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రమణారావు నేతృత్వంలో రైల్వే, రోడ్లు-భవనాలు, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు ప్రతిపాదిత బ్రిడ్జి ప్రాంతంలో సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ స్థలం, అప్రోచ్ రోడ్లు, భూసేకరణ అవసరాలు, యుటిలిటీ మార్పిడి వంటి సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ప్రాజెక్టును త్వరితగతిన అమలు చేయాలని కోరిన నేపథ్యంలో ఈ ప్రక్రియ వేగం అందుకుంది. రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రమణారావు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి గతిశక్తి పథకం కింద పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ప్రాజెక్టుకు అవసరమైన నిధులను పూర్తిగా కేంద్రమే సమకూరుస్తుందని తెలిపారు. సంబంధిత శాఖలు తమ అంచనా వ్యయాలను త్వరగా సిద్ధం చేసి రైల్వే శాఖకు అందజేస్తే, వాటిని సమీకరించి రైల్వే బోర్డుకు పంపించి పరిపాలనా, సాంకేతిక అనుమతులు పొందేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.ఈ బ్రిడ్జి నిర్మాణంతో పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు రైల్వే క్రాసింగ్ వద్ద ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని అధికారులు పేర్కొన్నారు.ఈ పరిశీలనలో రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ అప్పలరాజు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసన్న, రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లోవరాజు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నీట్-2026లో శ్రీ చైతన్య విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం






**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 18:** నీట్-2026 ఫలితాల్లో కడప బృందావనం శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష ర్యాంకులు సాధించారు. విద్యార్థుల విజయంతో సంస్థలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.కడప బృందావనం శ్రీ చైతన్య విద్యాసంస్థలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు ప్రత్యేక విద్యా విధానంలో అభ్యసించిన విద్యార్థులు అనంతరం నీట్ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ ఏజీఎం రమణయ్య అభినందించారు. విద్యార్థుల పట్టుదల, కృషి, అంకితభావంతో పాటు ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయాలకు కారణమని ఆయన తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన ప్రాంతీయ ఇన్‌చార్జి బాల భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ మారుతి, ప్రత్యేక కార్యక్రమాల ఇన్‌చార్జి ఏ.పి.ఆర్. శ్రావణ్, లీడ్ ఇన్‌చార్జి విజయ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన అధ్యాపక బృందం, పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులకు విద్యాసంస్థ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

# ఏలేశ్వరంలో సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--రూ.1.52 కోట్లతో నిర్మించిన కేంద్రం ప్రారంభం
--తడి,పొడి వ్యర్థాల నిర్వహణతో సంపద తయారీకి అవకాశం
--స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ ప్రారంభం
--పట్టణ పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం
--ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే సత్యప్రభ



**కాకినాడ జిల్లా జూలై 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీలో రూ.1.52 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడివాడ నుంచి వర్చువల్ విధానంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీల్లో ఈ కేంద్రాలను ప్రారంభించారు.ఏలేశ్వరం మున్సిపాలిటీలో నిర్మించిన తడి వ్యర్థాల నుంచి కంపోస్ట్ తయారీ,పొడి వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ తడి,పొడి వ్యర్థాలను వేరు చేసి వాటి నుంచి సంపద తయారీకి ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని గ్రామాలు,పట్టణాల పరిశుభ్రతతో పాటు ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ బొదదిరెడ్డి గోపి,పట్టణ టీడీపీ అధ్యక్షులు మూది నారాయణస్వామి,మాజీ మున్సిపల్ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,నాయకులు రుచి రమేష్,ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను, రాయుడు చిన్న,జొన్నాడ వీరబాబు, సామంతుల గోపి,కోట్ల కృష్ణ,కర్రోతు గాంధీ,చిక్కాల లక్ష్మణరావు, పసల సూరిబాబు,బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,జిగటాపు సూరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే ధ్యేయం

- ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- రూ. 41 లక్షల ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో మరమ్మత్తు పనులను మరమ్మతు పనులను నిర్వహించిన హరి కార్తీక ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్
- నిర్మాణాలను ప్రారంభించిన రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్
- నిర్మాణ పనులలో మెరుగైన నాణ్యతను కనబరిచారని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమణ మూర్తిని అభినందించిన ఎమ్మెల్యే




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో హరి కార్తీక ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. ఎన్ డాక్టర్ రమణ మూర్తి ఆధ్వర్యంలో రూ. 41 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టిన మరమ్మతు పనులను శనివారం నాడు ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా పనుల్లో మెరుగైన నాణ్యతను కనబరించి నందుకు గాను మేనేజింగ్ డైరెక్టర్ రమణ మూర్తిని ఆయన అభినందించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. వైద్యులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏ ఒక్కరికీ ప్రభుత్వ వైద్యం దూరం కాకూడదన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరితో సిబ్బంది ఆప్యాయంగా వ్యవహరించాలన్నారు. అవసరమైన మందులు పరీక్షలు చికిత్సలు అందించి ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు.మరింత విశ్వాసం కల్పించాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ, ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము, పట్టణ పార్టీ అధ్యక్షుడు అనకాపల్లి చిన రంగ అనకాపల్లి శ్రీనివాస రావు , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పే డా డ సుజాత , డాక్టర్ అనకాపల్లి పావని వైద్య సిబ్బంది అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు తీర్చడమే ఈ సర్వసభ్య సమావేశం

ఎంపీపీ అమ్రేష్



**కౌతాళం, జులై 18 ప్రజా జ్యోతి** కౌతాళం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరము నందు, శనివారం రోజున మండల అధ్యక్షులు అమరేష్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు వైద్యము మరియు ఆరోగ్య శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పశు సమర్థక శాఖ,రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, తుంగభద్ర ప్రాజెక్ట్ ఎల్ఎల్సి శాఖ,ఏపీ ఎస్పీడీసీఎల్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా మరియు శానిటేషన్ శాఖ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యాశాఖ, ఐసిడిఎస్ మరియు తదితర శాఖల పై తాజా ప్రగతి నివేదికలను ఆయా శాఖ అధికారులు చదివి వినిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అంబ్రేష్ 1మరియు2 రామలింగయ్య స్వామి, శ్రీమతి లిఖిత, మండల కో ఆప్టేడ్ సభ్యులు మహబూబ్ సాహెబ్,ఎంపిటిసి సభ్యులు, ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డి, ఎంపీడీవో స్వర్ణలత, ఎంఈఓ 2 శోభారాణి, వ్యవసాయ అధికారి శేషాద్రి, విద్యుత్ ఏయి నరసన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య,వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు డాక్టర్ కిరణ్,ఫరీద్ ఖాన్, డాక్టర్ జగదీష్ బాబు,అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అరుణకుమారి, టీబీపీ ఎల్ఎల్సి అసిస్టెంట్ ఇంజనీర్ ఈశ్వర్,నరసన్న, నాగ మల్లయ్య కార్యాలయపు పరిపాలన అధికారి సత్యన్న,రెవెన్యూ డిపార్ట్మెంట్ పంచాయతీ కార్యదర్శులు యోగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# శ్రావణమాసంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.... ఆర్డీవో అరుణాదేవి,

:-దేవాలయం డిప్యూటీ కమీషనర్ వాణి,బోర్డ్ చైర్మన్ టీజీ పాండురంగ శెట్టి



**కౌతాళం, జులై 18 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ (ఈరన్న) స్వామి శ్రావణమాసం సందర్భంగా శనివారం రోజున సమన్వయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో అరుణాదేవి, దేవాలయం డిప్యూటీ కమీషనర్ వాణి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ టీజీ పాండురంగ శెట్టి మాట్లాడుతూ ఎలాగైనా సరే శ్రావణమాసంలో భక్తులకు కాలువ ద్వారా నీళ్లు వదలాలని ప్రత్యేకంగా గుర్తు చేశారు.నాలుగు వైపులా రోడ్లు కూడా వెయ్యాలని సంబంధించిన అధికారులకు సూచిం చారు. ప్రతి శాఖ శ్రావణమాసంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడడం మన అందరి బాధ్యత అని అన్నారు. అదేవిధంగా శ్రావణమాసంకీ సంబంధించి వాల్ పోస్టర్ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడకు వైసీపీ శ్రేణుల సంతాపం



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** నాడా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన వైఎస్ఆర్సిపి నాయకుడు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతికి మండల వైసీపీ శ్రేణులు సంతాపం తెలియపరిచాయి. మండల కేంద్రమైన కాట్రేనికోన గేట్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లా నరసింహమూర్తి, ఏడిది సుబ్బారావు, జగడం బాలయ్య, కోలాటి సత్యం,ఏడిది చక్రపాణి రావు,అయితా బత్తుల శ్రీను బాబు,అక్కల శివరాం,రంబాల శ్రీను,మోకా శ్రీనివాస్ రావు తదితరులుఈ కార్యక్రమంలో ఉన్నారు.

# కొత్తపేట శ్రీ గంగమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం విజయవంతం

రూ.9.20 లక్షలకు షామియానాలు, వంట పాత్రల కాంట్రాక్టు దక్కింపు

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 18:** కడప జిల్లా కొత్తపేట గ్రామంలోని శ్రీ గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన 2026--27 సంవత్సర వార్షిక బహిరంగ వేలం శనివారం దేవస్థాన ప్రాంగణంలో పారదర్శకంగా నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి దేవస్థానానికి అధిక ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.జిల్లా దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి ఈవో రవిశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో, ఆలయ కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్, ఆలయ చైర్మన్ సోమల మాధవరెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు.వేలంలో షామియానాలు, టేబుళ్లు, కుర్చీలు, వంట పాత్రల సరఫరా కాంట్రాక్టును బి. ఆంజనేయులు రూ.9.20 లక్షలకు అత్యధిక పాట పాడి దక్కించుకున్నారు. కూల్‌డ్రింక్స్ దుకాణం కాంట్రాక్టును బి. రమణ యాదవ్ రూ.30 వేలతో, పాదరక్షల స్టాండ్ కాంట్రాక్టును కే. పెద్ద ఓబులేసు రూ.6,700కు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్, ఆలయ చైర్మన్ సోమల మాధవరెడ్డి మాట్లాడుతూ భక్తుల సహకారంతో నిర్వహించిన బహిరంగ వేలంలో గత ఏడాది కంటే అధిక ఆదాయం లభించిందన్నారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు శ్రీనివాసులు, చెంద్రాయుడు, కాంతమ్మ, ఈశ్వరమ్మ, గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రధాన అర్చకుడు గంగయ్య, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.వేలం ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, భక్తులకు ఆలయ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అధికారులతో చర్చాగోష్టి

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే మార్గాలపై శాస్త్రవేత్తల సూచనలు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 18:** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితులు, పంటలపై పడుతున్న ప్రభావం, రైతులు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై వ్యవసాయ పరిశోధన స్థానం, ఊటుకూరులో శనివారం రైతులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో చర్చాగోష్టి నిర్వహించారు.వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల పరిధిలోని వివిధ వ్యవసాయ విభాగాల్లో నెలకొన్న వర్షపాత లోటు, పంటల సాగు పరిస్థితులు, పంట నష్టాలపై సమగ్రంగా చర్చించారు. వరి, వేరుశనగ, మినుము, పత్తి పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన పెంచేందుకు పరిశోధన స్థానం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూమిలో తేమను సంరక్షించడం వంటి పద్ధతులను రైతులకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. జిల్లా ఉప వ్యవసాయ సంచాలకుడు వెంకటేసు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కోరారు. అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి ఉప వ్యవసాయ సంచాలకుడు మజీద్ అహ్మద్ మాట్లాడుతూ కంది, జొన్న, అలసంద, ఉలవలు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను సాగు చేయాలని సూచించారు.అనంతరం ఎల్‌నినో ప్రభావ సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ వి. శిల్పకళ, డాట్ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఎన్. కృష్ణప్రియ, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ తమ సూచనలు అందించారు.అలాగే వివిధ వ్యవసాయ విభాగాల సహాయ వ్యవసాయ సంచాలకులు తమ పరిధిలోని వర్షపాత పరిస్థితులు, పంటల స్థితిగతులను వివరించారు. శాస్త్రవేత్తలు సునీల్ కుమార్, శ్రీవల్లి, యాస్మిన్, సాయి మహేశ్వరి, మానస, విజయ నిర్మల, పీరు సాహెబ్ రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి తగిన సలహాలు అందించారు. కార్యక్రమంలో కడప, కమలాపురం డివిజన్ల రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి రహదారులు ప్రధాన ఆధారం

- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం
- కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుంది ప్రతీ గ్రామానికి నాణ్యమైన రహదారులు
- రూ. 7 కోట్లతో పొందూరు మండలంలో పలు నూతన బీటీ రోడ్ల ప్రారంభోత్సవం
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలంలో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించిన పలు బీటీ( తారు రోడ్డులను) రహదారుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా రూ.2 కోట్ల నిధులతో తండ్యం గ్రామం నుండి మూడు మర్రి చెట్ల వరకు ,రూ.1.2 కోట్ల నిధులతో పొందూరు నుండి లుట్ట పేట వరకు ,రూ.2.4 కోట్ల నిధులతో పొందూరు నుండి సర్వేశ్వరపురం వరకు ,రూ. కోటి రూపాయలతో గూనన పేట నుండి మంగంపేట వరకు నూతనంగా నిర్మించిన రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి రహదారులే ప్రధాన ఆధారమని, మంచి రోడ్లు ఉంటేనే వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారం వంటి అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గతంలో దెబ్బతిన్న రహదారుల కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారులను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రూ.7 కోట్లతో నిర్మించిన నూతన బీటీ రహదారులు పూర్తికావడం వల్ల గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డులకు, వ్యాపార కేంద్రాలకు తక్కువ సమయంలో తరలించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, ఉద్యోగులు తమ కార్యాలయాలకు, ప్రజలు ఆసుపత్రులకు, అత్యవసర సేవలకు వేగంగా చేరుకునేందుకు ఈ రహదారులు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.ఆముదాలవలస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.నియోజకవర్గంలోని ఏ గ్రామం కూడా అభివృద్ధికి దూరంగా ఉండదని స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర్ ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్, మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ ,,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,ఏ .ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి రంగ అనకాపల్లి శ్రీనివాస రావు దండా మురళీ గుర్రాల సుమంత్ ,ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఏ.పి.ఓ పైల శ్రీని వాస రావు ఈ.ఈ ఆర్ అండ్ బి డివిజన్ శ్రీకాకుళం కె.వి ప్రసాద్ రావు, డి.ఈ.ఈ ఆర్.అండ్ బి సబ్ డివిజన్ ఆమదాల వలస ఆర్ గణపతి రావు, ఏ.ఈ.ఈ పొందూరు పి. టి రాజు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అధికారులు మహిళ లు, యువత స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి,దివంగత నేత ముద్రగడకు ఎమ్మెల్యే సత్యప్రభ ఘన నివాళి

--ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే
--ప్రజా సమస్యలపై పోరాడిన ముద్రగడ సేవలు చిరస్మరణీయం
--రాజకీయ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా “ముద్రగడ”
--ఎమ్మెల్యేతో కలిసి నివాళులర్పించిన టీడీపీ నాయకులు



**కాకినాడ జిల్లా జూలై 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత,స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మృతికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సంతాపం వ్యక్తం చేశారు.కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి టిడిపి నాయకులతో చేరుకున్న ఆమె,ముద్రగడ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ ఆయన తనయులు ముద్రగడ బాలు,గిరిబాబులకు ధైర్యం చెప్పారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ముద్రగడ పద్మనాభం సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.రాజకీయ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ముద్రగడ పద్మనాభం ప్రజల మనసుల్లో నిలిచిపోతారని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణ స్వామి, నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,ఏలేశ్వరం పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,ప్రత్తిపాడు సిహెచ్సి వర్కింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు వెలుగుల నాని,బొల్లు వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు, ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, మండల మాజీ ప్రతిపక్ష నేత మిరియాల శ్రీను,నాయకులు బద్ది రామారావు, బొల్లు కొండబాబు,రుచి రమేష్,బుద్ధ ఈశ్వరరావు,చక్కపల్లి నవీన్, వాల్టన్,యిటంశెట్టి భాస్కర్ బాబు తదితరులు ముద్రగడకు నివాళులర్పించారు

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే ధ్యేయం

- ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- రూ. 41 లక్షల ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో మరమ్మత్తు పనులను
- మరమ్మతు పనులను నిర్వహించిన హరి కార్తీక ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్
- నిర్మాణాలను ప్రారంభించిన రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్
- నిర్మాణ పనులలో మెరుగైన నాణ్యతను కనబరిచారని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమణ మూర్తిని అభినందించిన ఎమ్మెల్యే



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో హరి కార్తీక ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. ఎన్ డాక్టర్ రమణ మూర్తి ఆధ్వర్యంలో రూ. 41 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టిన మరమ్మతు పనులను శనివారం నాడు ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా పనుల్లో మెరుగైన నాణ్యతను కనబరించినందుకు గాను మేనేజింగ్ డైరెక్టర్ రమణ మూర్తిని ఆయన అభినందించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి , రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. వైద్యులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏ ఒక్కరికీ ప్రభుత్వ వైద్యం దూరం కాకూడదన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరితో సిబ్బంది ఆప్యాయంగా వ్యవహరించాలన్నారు. అవసరమైన మందులు , పరీక్షలు చికిత్సలు అందించి ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు. మరింత విశ్వాసం కల్పించాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ, ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము, పట్టణ పార్టీ అధ్యక్షుడు అనకాపల్లి చిన రంగ , అనకాపల్లి శ్రీనివాస రావు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పే డాడ సుజాత , డాక్టర్ అనకాపల్లి పావని వైద్య సిబ్బంది అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## వర్షాల కోసం శివునికి 525 బిందెలతో జలాభిషేకం

నెల్లిపర్తిలో భక్తిశ్రద్ధలతో ఉమారామలింగేశ్వర స్వామికి మహా జలాభిషేకం



**ఆమదాలవలస:::** ప్రజా జ్యోతి మండల పరిధిలోని నెల్లిపర్తి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగిపోవాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలు ఏకమై స్వామివారికి మహా జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మంగళవాయిద్యాల నడుమ 525 బిందెల పుణ్యజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఈ వేడుక శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారికి ప్రత్యేక అర్చనలు, రుద్రాభిషేకాలు పూర్తి చేసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వర్షాల కోసం గ్రామంలో నిర్వహించిన ఈ జలాభిషేక మహోత్సవంలో శెట్టి పద్మ, శెట్టి రవణమ్మ, శెట్టి ధనలక్ష్మి, గృహలక్ష్మి, సంధ్యారాణి, పుష్పలత, పద్మ, లక్ష్మి, దేవి, అరుణ, నీలవేణి, ఉషారాణి,స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో మురిసిపోయింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

: ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**బేతంచర్ల:జూలై 18,(ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం బేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.ఈ సందర్భం గా పలువురు ప్రజలు తాగునీరు, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే.. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని పేర్కొన్న ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావచ్చని, పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తహసిల్దార్ నాగమణి ఎంపీడీవో ఫజల్ రహిమాన్ సీఐ డి. వెంకటేశ్వరరావు ఎస్ఐ రమేష్ బాబు ,మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య పట్టణ టిడిపి నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ అధికారులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మన ఊరుశుభ్రత. మన బాధ్యత స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సియ్యారి దొన్ను దొర. జాయింట్ కలెక్టర్ శ్రీ పూజ.




**అనంతగిరి మండలం. జూలై 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి** సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం.మన ఊరిని శుభ్రపరిచే బాధ్యతను ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీ.ఎస్.ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొరఅన్నారు. హుకుంపేటలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర. స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి దొన్ను దొర. రామరాజు జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కలెక్టర్ పూజ గహాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రత పై అవగాహన కలిశాల్సిన బాధ్యత అధికారులకు రాజకీయ ప్రజా ప్రతినిధులకు ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉండకపోవడం వల్లనే అనారోగ్యానికి గురి కావలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అదిపర్యావరణహితం కాదని సూచించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. స్వచ్ఛ అరకుగా మార్చేందుకు ఇటీవలే స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తో మాట్లాడామని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా వర్ధిల్లుతున్న అరకును స్వచ్ఛ అరకుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని దొన్ను దొర పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ప్లాస్టిక్ లేకుండా చేయాలన్నదే తన తపనన్నా రు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ రహిత అల్లూరి జిల్లాగా చూడాలన్నదే ఆశయమనిఆదిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ రీసైకిల్ కోసంపరిశ్రమ ఏర్పాటు కు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి అంగీకరించారనితెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని కోరారు.

## ముద్రగడకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ జిల్లా జూలై 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాపు ఉద్యమ నేత,మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ,కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు ఘన నివాళులర్పించారు.అనంతరం ముద్రగడ తనయులు ముద్రగడ బాలు,ముద్రగడ గిరిబాబులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభం సమాధి వద్ద పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ప్రజా నేతగా ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కాపు సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి,ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.సాధారణ కుటుంబం నుంచి ఎదిగి మంత్రిగా,ప్రజా ప్రతినిధిగా అనేక పదవులు నిర్వహించి ప్రజలకు సేవలందించారని కొనియాడారు.ముద్రగడ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని,ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## రిపోర్టర్ లక్ష్మయ్యకు ఎమ్మెల్యే పరామర్శ



**బేతంచర్ల: జూలై 18,(ప్రజా జ్యోతి)**బైక్ ప్రమాదంలో గాయపడిన ఈనాడు రిపోర్టర్ లక్ష్మయ్యను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పరామర్శించారు. బేతంచర్ల పట్టణంలో జరిగిన ఈ ఘటనలో గాయపడిన లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు, ఆరోగ్య పురోగతిపై వివరాలు తెలుసుకుని, మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. లక్ష్మయ్య త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.పాత్రికేయులు ప్రజా సమస్యలను సమాజం ముందుకు తీసుకువచ్చే వారని, వారి సేవలు ఎంతో విలువైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# నేతన్నను మరిచిన కూటమి ప్రభుత్వం

**కూటమి ప్రభుత్వంలో నేతన్నలకు రెండేళ్లు గుండు సున్నా**
**బాబు గారి మాట... నీటి మీద రాత ఒక్కటే**
**వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ధ్వజం**

**రాయచోటి, జూలై 18 ప్రజా జ్యోతి** నేతన్నల సంక్షేమానికి వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు నిరంతర భరోసా కల్పిస్తే, కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా చేనేత కుటుంబాలను పూర్తిగా విస్మరించిందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్, పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు.జగన్ ప్రభుత్వం 2019–20 నుంచి 2023–24 వరకు వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతి అర్హతగల చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24 వేల చొప్పున ఐదు విడతల్లో మొత్తం రూ.1.20 లక్షలు అందించిందన్నారు. సుమారు 80 వేల కుటుంబాలకు రూ.969.77 కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేసి దేశంలోనే ఆదర్శ సంక్షేమ పథకంగా నిలిపిందన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా నేతన్న నేస్తం అమలు ఆగలేదని గుర్తు చేశారు.ఎన్నికల ముందు జగన్ అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని కొనసాగిస్తామని, అంతకంటే మెరుగ్గా అమలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్న నేస్తాన్ని నిలిపివేశారని ఆరోపించారు. 2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడంతో ప్రతి అర్హతగల నేతన్న కుటుంబం రూ.48 వేల మేర నష్టపోయిందన్నారు. ఇప్పుడు నేతన్న భరోసా పేరుతో రూ.25 వేల సాయం ఇస్తామని ప్రచారం చేస్తూ, రెండేళ్లుగా ఇవ్వాల్సిన రూ.48 వేల బకాయిని పూర్తిగా దాచిపెడుతున్నారని విమర్శించారు. జగన్ ఇచ్చిన రూ.24 వేలపై కేవలం రూ.1,000 పెంచామని చెప్పడం కంటే ముందు, రెండేళ్లుగా నిలిపివేసిన సాయాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో 80,686 కుటుంబాలు లబ్ధి పొందగా, ప్రస్తుతం కేవలం 54 వేల మందినే అర్హులుగా గుర్తించడం దారుణమన్నారు. ప్రభుత్వం మరోవైపు రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలు ఉన్నాయని చెబుతూనే, నగదు సాయానికి మాత్రం 54 వేల మందినే ఎంపిక చేయడం ఏ విధమైన భరోసా అని ప్రశ్నించారు.మగ్గం, విద్యుత్ కనెక్షన్, జియో ట్యాగింగ్, వృత్తి ధ్రువీకరణ వంటి కొత్త నిబంధనల పేరుతో నిజమైన నేతన్నలను పథకం నుంచి తొలగించే ప్రయత్నం చేస్తే వైఎస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు.నిజంగా నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే, 2024–25 మరియు 2025–26 సంవత్సరాలకు సంబంధించిన బకాయిలతో కలిపి ప్రతి అర్హతగల నేతన్న కుటుంబానికి రూ.50 వేల చొప్పున వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

జగన్ హయాంలో నేతన్న నేస్తం అమలు

| ఆర్థిక సంవత్సరం | లబ్ధిదారుల కుటుంబాలు | ఒక్కో కుటుంబానికి | విడుదల చేసిన మొత్తం |
|---|---|---|---|
| 2019–20 | 79,000 | రూ.24,000 | రూ.189.53 కోట్లు |
| 2020–21 | 81,024 | రూ.24,000 | రూ.194.46 కోట్లు |
| 2021–22 | 80,032 | రూ.24,000 | రూ.192.08 కోట్లు |
| 2022–23 | 80,546 | రూ.24,000 | రూ.193.31 కోట్లు |
| 2023–24 | 80,686 | రూ.24,000 | రూ.193.64 కోట్లు |




మొత్తం ఐదు విడతల్లో:
ఒక్కో కుటుంబానికి: రూ.1.20 లక్షలు
మొత్తం విడుదల: సుమారు రూ.969.77 కోట్లు

ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు
2024–25 ఆర్థిక సంవత్సరానికి నేతన్న భరోసా ఎందుకు ఇవ్వలేదు?
2025 ఆగస్టులో రూ.25 వేల సాయం ప్రకటించి, ఏడాది గడిచినా ఎందుకు అమలు చేయలేదు?
ఇప్పుడు ప్రకటిస్తున్న రూ.25 వేల సాయం ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది?
గత రెండేళ్లకు సంబంధించిన రూ.48 వేల బకాయిని ప్రభుత్వం చెల్లిస్తుందా? లేదా?
జగన్ ప్రభుత్వంలో 80,686 కుటుంబాలకు సాయం అందితే, ఇప్పుడు కేవలం 54 వేల మందినే ఎందుకు ఎంపిక చేశారు?
ప్రభుత్వం చెప్పిన 93 వేల చేనేత కుటుంబాల్లో మిగిలిన దాదాపు 39 వేల కుటుంబాలకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది.? అని విజయ భాస్కర్ కూటమి ప్రభుత్వంపై ద్యాజమెత్తరు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురం హరినాద్.పట్టణ చేనేత అధ్యక్షుడు పురం శ్రీరాములు, పాల్గొన్నారు

# వైసీపీని వీడి టీడీపీలోకి 20 కుటుంబాలు సామూహిక చేరిక

**– కందువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన యువ నాయకులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు**
**– ప్రజల్లో ఆత్మీయ విశ్వాసం నింపడమే బలం మండల అభివృద్ధిపై టీడీపీ ప్రత్యేక దృష్టి సారించింది**
**– ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : కిమిడి రామ్ మల్లిక్ నాయుడు**
**– అంతర్గత రోడ్ల నిర్మాణం , నీటి పారుదల సౌకర్యాలకు కృషి : మాజీ ఎంపీపీ ,జిల్లా టిడిపి రైతు అధ్యక్షులు పైల బలరాం**

**గరివిడి , ప్రజాజ్యోతి న్యూస్ :** గరివిడి మండలం, దేవాడ గ్రామ పరిధిలోని చీపురుపల్లి క్యాంప్ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ శ్రేణులకు మరో పటిష్టమైన బలం చేకూరింది. గ్రామంలోని ప్రముఖ వ్యక్తి మహంతి వాసు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరాయి.కొత్తగా చేరిన వారికి చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు తనయుడు ,యువ నేత, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పార్టీ కండువా కప్పి, పార్టీ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆత్మీయ విశ్వాసమే టిడిపి బలమని అన్నారు. దేవాడ గ్రామ ప్రజలు చూపిన ఈ నమ్మకాన్ని మేము కాపాడుకుంటామని ,రాష్ట్ర ప్రభుత్వంలో టిడిపి ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ఇటీవల ప్రకటించిన అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు , పింఛన్ పెంపు వంటి నిర్ణయాలు దళిత, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. ఈ ప్రభుత్వ విధానాల వల్లనే ప్రజలు మా వైపు ఆకర్షితులవుతున్నారనన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,





జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు పైల బలరాం పాల్గొని కొత్త సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గరివిడి మండలం అభివృద్ధి పట్ల టిడిపి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, మండలంలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, నీటిపారుదల సౌకర్యాల కల్పనకు పార్టీ కృషి చేస్తుందన్నారు. ఇవన్నీ ప్రజల ఓటు వల్లే సాధ్యమవుతాయన్నారు.టిడిపి గరివిడి మండల అధ్యక్షులు సారిపాక సురేష్ మాట్లాడుతూ దేవాడ గ్రామంలో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో టిడిపి త్రివర్ణ పతాకం ఎగురవేస్తుందన్నారు. ఈ 20 కుటుంబాల చేరిక మా బలాన్ని మరింత పెంచిందన్నారు.కొత్తగా చేరిన కుటుంబాల తరపున మహంతి వాసు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధి పనులు చూసి మేమంతా కలిసి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నామన్నారు. పార్టీ మాకు అన్ని విధాల అండగా ఉంటుందని నమ్మకం ఉందన్నారు.టిడిపి శ్రేణులు ఈ చేరికను స్వాగతిస్తూ, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సభ్యులందరికీ పార్టీ తరపున ఘన స్వాగతం పలికారు.

# మాధవరం సర్పంచ్ రేసులో కసినేని వీరమల్లు నాయుడు

**–తెదేపాలో కీలక పాత్ర పోషిస్తున్న కసినేని కుటుంబం**
**–అన్ని వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో ముందంజ**

**రాయచోటి జూలై 18 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గంలోని మాధవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ రేసులో ప్రముఖ తెదేపా నేత కసినేని వీరమల్లు నాయుడు ముందంజలో ఉన్నారు. రాయచోటిలో తెదేపాను బలోపేతం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ఈయన, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరపున సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతుండడంతో రాయచోటి నియోజకవర్గంలో ఈ కసినేని వీరమల్లు నాయుడు సర్పంచ్ రేస్ హాట్ టాపిక్ గా మారింది. సర్పంచ్ అభ్యర్థిగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**రాజకీయ నేపథ్యం:** పార్టీ ఆవిర్భావం నుంచి వీరి కుటుంబశీ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు.గతంలో వైకాపా ప్రభుత్వంలో టీడీపీ పార్టీకి క్రియాశీలకంగా పనిచేసిన కసినేని వీరమల్లు నాయుడు టీడీపీ కార్యకర్తల, నాయకులు తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు.తెదేపా అధిష్టానం, స్థానిక నేతల సహకారంతో ఆయన రాజకీయంగా బలపడ్డారు. మాధవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయడానికి కసినేని నిరంతర కృషి చేస్తున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారు. రాయచోటి మండలనికి చెందిన ఇతర కూటమి నాయకులతో కలిసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. మాధవరం సర్పంచ్ రేసులో ప్రాధాన్యత: రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత శక్తివంతం చేయాలన్న లక్ష్యంతో ఆయన స్థానిక ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో నిరంతరం మమేకమవుతున్నారు. ఈ పరిణామాలు ఆయన్ను మాధవరం రేసులో తెదేపా తరపున అత్యంత పలువురు నిలుపుతున్నారు. మాధవరం మేజర్ పంచాయతీలో తెదేపా పార్టీ క్యాడర్ బలంగా ఉండటం, కూటమి నాయకులు, కార్యకర్తలు పూర్తి భరోసా ఉండటం ఆయనకు కలిసివచ్చే అంశం. రాజకీయంలోకి టీడీపీ ఆవిర్భావం సమయం లోనే ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాయచోటి మండలంలో పలు గ్రామాల్లో సొంత డబ్బులతో మంచినీటి ట్యాంకర్లను నీటిని సరిపడా చేశారు.. పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కసినేని కుటుంబ సభ్యులు ముందంజలో ఉంటారు. రాజకీయంగా ఎంతో చైతన్యం ఉన్న రాయచోటి లో కసినేని వీరమల్లు నాయుడు



నిలబడటం తధ్యమని పలువురు చర్చించుకుంటున్నారు. తెదేపా జిల్లా పార్టీ ,నియోజకవర్గ ఇన్చార్జిలతో చర్చలు: ఇటీవల తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ తో కూడా సర్పంచ్ పై పావులు కలిపినట్లు విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం.నారా లోకేష్,జిల్లా పార్టీ నాయకత్వం హామీ ఇచ్చినట్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న టిడిపికి చెందిన బడా నాయకులు కూడా మద్దతు తెలిపినట్లు తెలిసింది. కసినేని వీరమల్లుకు సర్పంచ్ పదవిపై అభయ హస్తం రావడంతో కొందరు వలస నాయకులు జీర్ణించు కోలేక పోతున్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సాంబశివ ఎన్నిక

**మదనపల్లె జూలై 18 ప్రజా జ్యోతి** విజయవాడ లో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశంలో ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తున్న సాంబశివ ను ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సాంబశివ, మాట్లాడుతూ జూలై 18న విజయవాడలో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశంలో నన్ను ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం పట్ల రాష్ట్ర నాయకత్వానికి, రాష్ట్ర సమితి సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాపై ఉంచిన ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తాను. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధన కోసం, కనీస వేతనాల అమలు, కాంట్రాక్టు–ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కార్మిక వ్యతిరేక విధానాల రద్దు కోసం




ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా ఉద్యమాలు నిర్వహించేందుకు కృషి చేస్తాను.అన్నమయ్య జిల్లాలో ఏఐటీయూసీని మరింత బలోపేతం చేసి, ప్రతి కార్మికుడి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రతి రంగంలోని కార్మికులను సంఘటితం చేసి ఉద్యమాలను విస్తృతం చేస్తామని తెలిపారు

## రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు పై శిక్షణ కార్యక్రమం.



ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. **శ్రీకాకుళం పాతపట్నం** వ్యవసాయ శాఖ, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) పధకములో భాగముగా పాతపట్నం మండలం, కోదూరు గ్రామంలో రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు పై శిక్షణ మరియు అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా రైతు శిక్షణా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ. ఆర్. శ్రీనివాసరావు, వ్యవసాయ పరిశోధన స్థానం, రాగోలు శాస్త్రవేత్త డా. పి. ఉదయబాబు, కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస శాస్త్రవేత్త డా. ఎస్. కిరణ్ కుమార్, రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీ వై సురేష్, పాతపట్నం మండల వ్యవసాయ అధికారి శ్రీ కె. సింహాచలం, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు శాస్త్రవేత్తలు ఎల్ నినో ప్రభావం, పంటల మార్పిడి ఢ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పై సవివరంగా తెలియపరిచారు.అదే విధముగా నేల ఆరోగ్యాన్ని కాపాడడంలో భాగంగా సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు ప్రాముఖ్యతను వివరిస్తూ రసాయన ఎరువులు వినియోగాన్ని తగ్గించుకోవాలని మరియు మోతాదుకు మించి వాడకూడదని వివరించడం జరిగింది.అదేవిధంగా వరి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించడం వారి సమస్యలకు పరిస్కారం చెప్పడం జరిగింది డ్రోన్ ద్వారా నానో ఎరువుల స్ప్రేయింగ్ చేసుకోవాలని రైతులకు సూచించడమైనది.

## పొందూరు ఎస్. ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన జి రాజేష్

**– మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం : ఎస్. ఐ రాజేష్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల నూతన ఎస్. ఐ గా జి రాజేష్ శనివారం నూతన బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఎచ్చెర్ల , రణస్థలం , కంచిలి మెలియపుట్టి , సి.సి.ఎస్ స్టేషన్లలో ఎస్. ఐ గా విధులు నిర్వహించారు. పొందూరు లో ఎస్. ఐగా విధులు నిర్వహించిన సత్యన్నారాయణ రణస్థలంకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పొందూరు నూతన ఎస్. ఐ గా జి రాజేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్. ఐ జి రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని , చట్టాన్ని గౌరవించే ప్రతీ పౌరుడికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామన్నారు. నేరాలు అసాంఘిక కార్యకలాపాలు ,అక్రమ రవాణాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానస్పద వ్యక్తుల లేదా సంఘటనలు గమనించినట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## వైదల్యం కలిగిన విద్యార్థులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన ఎంఈఓ 2 శోభారాణి



**కౌతాళం, జులై 18 ప్రజా జ్యోతి** కౌతాళంలోని భవిత సెంటర్ కు 2025–26 సంవత్సరానికి గాను 13 మంది ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఉపకరణాలు రావడం జరిగినది. సమగ్ర శిక్ష అభియాన్ వారు అలిమ్కో మెడికల్ క్యాంపు నిర్వహించి వైకల్యం కలిగిన పిల్లలకు వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ టి.ఎల్.ఎమ్ కిడ్స్ రావడం జరిగింది. వీటిని ఎంఈఓ శోభారాణి మేడం చేతుల మీరగా వాటిని పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా మేడం మాట్లాడుతూ మన మండలంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 శోభ రాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు త్రివేణి, మరియు ఐఆర్టీ అయినటువంటి షబానా పర్వాన్, సాయికుమార్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంటికి స్వయంగా విచ్చేసిన మంత్రి మండిపల్లి



**లక్కిరెడ్డిపల్లి, జూలై 18 ప్రజా జ్యోతి** మండలంలోచింతకుంట పల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సయ్యద్ రిజ్వాన్ , సయ్యద్ తౌసేప్ దంపతులు ఇటీవల కాలంలో మగ బిడ్డకు జన్మించారు.దీంతో లక్కిరెడ్డిపల్లి మండలం లో పర్యటిస్తున్న రాష్ట్ర యువజన, క్రీడా, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి సహచరులు సమాచారం అందించడంతో నేరుగా చింతకుంట పల్లెలోని వారి ఇంటికి వెళ్లి బిడ్డను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆశీర్వదించడంతో కుటుంబ సభ్యులు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి లో ఉన్న ఒక చిన్న కార్యకర్తను గుర్తించి స్వయంగా తన ఇంటికి మంత్రి రావడంతో రిజ్వాన్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,